www.vishalabharati.com
epaper:vishalabharati.com

శుక్రవారం, హైదరాబాద్
20 అక్టోబర్ 2023
సంపుటి:1 సంచిక:357

# విశాల భారతి

తెలుగు దినపత్రిక




..మిగతా 2 లో

## రావి ఆకుపై విశాలభారతి లోగో

- రావి ఆకుపై విశాల భారతి లోగో గీసిన లీఫ్ ఆర్టిస్ట్ గుండు శివ కుమార్..

"సీఎం కేసీఆర్‌ది కుటుంబ పాలన కాదా? తమది కుటుంబ పాలన కాదు అని గట్టిగా చెప్పే దమ్ముందా తండ్రికొడుకులకు. కేసీఆర్ ది కుటుంబ పాలన అన్న రాహుల్ గాంధీ వ్యాఖ్యల్లో వాస్తవం కాదని చెప్పే దమ్ము కేసీఆర్, కేటీఆర్ లకు ఉందా అని సగటు తెలంగాణ వాది ప్రశ్నిస్తున్నారు. ప్రియాంక గాంధీ, రాహుల్ గాంధీ ఒకే వేదిక మీద నిలబడితే.. కేటీఆర్ ప్రశ్నించడం ఎంత వరకు సమంజసం. తమ పార్టీ రెండు రాష్ట్రాల్లో నష్టపోతుందని తెలిసినా.. తెలంగాణ ప్రజల న్యాయమైన కోరికను సోనియా గాంధీ నెరవేర్చారు. తెలంగాణ వస్తే.. టీఆర్ఎస్ పార్టీని కాంగ్రెస్ లో విలీనం చేస్తానన్న కేసీఆర్ అనక నమ్మక ద్రోహం చేయలేదా. ఇప్పుడేమో నీతులు చెబుతున్నారు. పుణ్యానికి ఇచ్చారా, చావు నోట్లో తల పెడితే వచ్చిదంటూ ఏవో చెప్పకుంటూ మరోసారి ప్రజల్లో తెలంగాణ సెంటిమెంటు పేరిట ఓట్లు దండుకోవడానికి వ్యూహాలు రచిస్తున్నారు. దేశం కోసం చనిపోయిన ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ తమ ప్రాణాలను త్యాగం చేశారు. ఈ విషయం అందరికి తెలిసిందే. అలాంటి వారి రక్తం పంచుకున్న రాహుల్, ప్రియాంక లను నోటికొచ్చినట్లు మాటలు అనడం కేటీఆర్ సంస్కరాన్ని తెలియజేస్తుంది. ఉల్టా చోర్ కోత్వాల్ కే డాంటే అన్నట్లు కేసీఆర్‌ది మాత్రం కుటుంబ పాలన కాదని, కాంగ్రెస్ పార్టీ వాళ్లదే కుటుంబ పాలన అంటూ అనడంలో కేటీఆర్ నీతి మాలిన వ్యాఖ్యల కనెక్షన్ ఎంటో అర్థం కాని మిస్టరీ. గొంగడిలో కూర్చొని ఎవడన్న వెంట్రుకలు ఏరే సంస్కృతి అధికార పార్టీది. ముఖ్యంగా తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ నిజాయితి గురించి, వాగ్ధానాల గురించి, గ్యారంటీల గురించి, ప్రజలకు చేసిన మేలు గురించి బీఆర్ఎస్ ప్రెసిడెంట్ కేసీఆర్, కేటీఆర్ కాంగ్రెస్ పార్టీని ప్రశ్నించే హక్కు ఉందా అని తెలంగాణ మేధావులు ప్రశ్నిస్తున్నారు.



# కేసీఆర్.. మీది కుటుంబ పాలన కాదా?

- తమది కుటుంబ పాలన కాదు అని గట్టిగా చెప్పే దమ్ముందా
- ఇదే విషయాన్ని రాహుల్ గాంధీ చెబితే ఎదురుదాడా?
- ప్రియాంక గాంధీ, రాహుల్ గాంధీ ఒకే వేదిక మీద నిలబడొద్దా.. ఇదేం నీతి
- ముగ్గురు కుటుంబసభ్యుల చేతుల్లో 18 శాఖలు వాస్తవం కాదా?
- రాజకీయంగా నష్టపోతామని తెలిసినా తెలంగాణ ఇచ్చింది సోనియమ్మ
- కాంగ్రెస్ లో విలీనం చేస్తానని చేయకపోవడం నమ్మక ద్రోహం కాదా కేసీఆర్
- గొంగడిలో కూర్చొని వెంట్రుకలు ఏరే సంస్కృతి ఎవరిది కేటీఆర్

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

**ఢిల్లీని తాకిన బీఆర్ఎస్ అవినీతి**

జవహర్ లాల్ నెహ్రూ బిడ్డ ఇందిరా గాంధీ కొడుకు రాజీవ్ గాంధీ భార్య సోనియా గాంధీ కొడుకు రాహుల్ గాంధీ వచ్చి.. తెలంగాణలో కేసీఆర్ అవినీతి పాలన గురించి మాట్లాడటం అంటే అధికార పార్టీ అవినీతి బాగోతం ఢిల్లీని తాకిందని అర్థం. ఇప్పటికే కవిత లిక్కర్ కేసు దేశవ్యాప్తంగా చర్చనీయాంశం అయింది. రెండు సార్లు పాలించే చాన్స్ ఇస్తే గ్రామాలకు మంచినీళ్ల పథకం కింద వందల కోట్లు వెనకేసుకున్నారు. నల్గొండ జిల్లాలో ఫ్లోరైడ్, కరువు ప్రారదోలే పేరిట భారీగా అవినీతి వ్యవహారాలను నడిపారు. మహాబూబ్‌నగర్ వంటి జిల్లాకు తామే మొత్తం చేశామని, అక్కడి ప్రజల తలరాతలు మార్చేశామని, ఒక మోటరు పెట్టి ఆర్భాటంగా పాలమూరు ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసిన గొప్పలు చెప్పుకుంటూ సిగ్గులేకుండా మరో చాన్స్ అని అడుగుతున్నారు. కేసీఆర్ ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయిందని విపక్షాలు మాట్లాడుతుంటే.. అధికార పార్టీ నేతలకు ఫ్యూజులు ఎగిరిపోతున్నాయి. కాళేశ్వరం ప్రాజెక్టును రూ. 80 వేల కోట్లతో నిర్మించినట్లు అధికార పార్టీ చెబుతున్న నిజం ఎంతో ఆ కాళేశ్వరునికే తెలియాలి. అనుబంధ ప్రాజెక్టుల పేరిట వందల కొట్లు దిగమింగిన విషయాన్ని ఎందుకు చెప్పరు. లక్ష కోట్ల అవినీతి జరిగిందని రాహుల్ గాంధీ అన్నదాంట్లో నిజం ఉందో లేదో రేపు ప్రజలు తేల్చుతారు. ప్రాజెక్టులకు అవార్డులు ఇచ్చే సంస్థలు వాటిని ఎలా కట్టారన్న విషయాన్ని పట్టించుకోరన్న విషయం కేటీఆర్ కు తెలియకపోవడం శోచనీయం.

**సీ టీమ్ అంటే చోర్ టీమ్**

కాంగ్రెస్ నాయకులు క్షేత్ర స్థాయిలో సమాచారాన్ని సేకరించి, వాటిని క్రోడీకరించి విమర్శలు చేస్తారు. ఈ విషయం కేటీఆర్ కు తెల్వదినిది కాదు. తాము సీ టీమ్ అంటూ కేటీఆర్ తరచూ ట్వీట్ లు చేస్తుంటాడు. సభల్లో మాట్లాడుతుంటాడు. సీ టీమ్ అంటే చోర్ టీమ్ అని అదే సమయంలో విపక్షాలు దుమ్మెత్తిపోస్తున్నారు. అయినా

..మిగతా 2 లో



# బీజేపీకి కేసీఆర్ సపోర్ట్

- ఆ పార్టీని నమ్మొద్దు
- నా మీద ఎన్నో కేసులు పెట్టారు
- కేసీఆర్ మీద ఎందుకు పెట్టలేదు
- తెలంగాణలో కాంగ్రెస్ హవా
- బీఆర్ఎస్ కు రోజులు దగ్గరపడ్డాయి
- మేం గెలిచాక కులగణన చేస్తాం
- మంథని, పెద్దపల్లి సభల్లో రాహుల్ గాంధీ



**విశాలభారతి, మంథని,పెద్దపల్లి:**

బీజేపీకి ముఖ్యంత్రి కేసీఆర్ ఫుల్ సపోర్ట్ చేస్తున్నారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ ఆరోపించారు. అందుకే ఈడీ, సీబీఐ ఆయన మీద కేసులు పెట్టడం లేదని విమర్శించారు. మంథనిలో నిర్వహించిన బస్సుయాత్ర, పెద్దపల్లిలో నిర్వహించిన బహిరంగసభల్లో రాహుల్ గాంధీ మాట్లాడారు. బీఆర్ఎస్ ఒంటరి కాదని.. బీజేపీ, ఎంఐఎం వారితో కలిసే ఉంటాయని విమర్శించారు. తాను బీజేపీకి వ్యతిరేకంగా పోరాడుతున్నాను కాబట్టే ఎన్నో కేసులు పెట్టారన్నారు. 'నా సభ్యత్వాన్ని లాక్కున్నారు.. నా ఇంటిని లాకున్నారు. మీ ముఖ్యమంత్రి బీజేపీకి మద్దతు ఇస్తున్నారు. అందుకే ఆయన వెంట సీబీఐ, ఈడీలు వెంటపడవు. ఎంఐఎం దేశవ్యాప్తంగా ఎన్నికల్లో పాల్గొని బీజేపీకి సహాయ పడుతోంది.' అంటూ రాహుల్ విమర్శించారు. 'బీజేపీతో పోరాడుతున్నానని నా డీఎన్ఏ నిరంతరం గుర్తు చేస్తోంది. భాజపాకు మద్దతు ఇచ్చే వారు నాపై విమర్శలు గుప్పిస్తుంటే నా పోరాటం సవ్యంగా సాగుతోందని అర్థం అవుతోంది. అది నాకెంతో సంతోషాన్ని కలిగిస్తోంది. తెలంగాణలో కాంగ్రెస్ హవా కొనసాగుతోంది. కచ్చితంగా ఇక్కడ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాం. ప్రజల పాలన ఏర్పడటం ఖాయం. పార్లమెంట్ లో ఓబీసీ జనాభా ఎంత అని నిలదీశా. దేశాన్ని 90 మంది అధికారులు పరిపాలిస్తున్నారు. అందులో ఓబీసీలు కేవలం ముగ్గురే. అందుకే దేశానికి ఎక్స్‌రే అవసరమని చెబుతున్నా. డాక్టర్ దగ్గరకు వెళ్లగానే ఏ రోగమో తెలియాలంటే ఎక్స్‌రే తీసుకు రమ్మంటారు. మా ప్రభుత్వం రాగానే ముందుగా ఎక్స్‌రే (కులగణన) తీయించే పని చేస్తాం'' అని రాహుల్ అన్నారు. తెలంగాణలో రాబోయే ఎన్నికలు దొరల తెలంగాణ, ప్రజల తెలంగాణ మధ్య జరగబోతున్నాయని రాహుల్ అన్నారు. తెలంగాణ వస్తే తనకు సంతోషంగా ఉంటుందని, రాష్ట్రంతో తనకున్న బంధం రాజకీయ సంబంధం కాదని చెప్పారు. మంథని బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. రాజకీయంగా పార్టీకి నష్టమని తెలిసినా, కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చారని, పదేళ్లు గడిచినా ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదని అన్నారు. ఒక కుటుంబంతో ఉండే అనుబంధం తనకు తెలంగాణతో ఉందన్న రాహుల్, నెహ్రూ, రాజీవ్ గాంధీ, ఇందిరా గాంధీలకు తెలంగాణతో మంచి అనుబంధం ఉందని గుర్తు చేశారు. తెలంగాణ సీఎం కేసీఆర్ ముఖ్యమంత్రిలా కాకుండా రాజులా వ్యవహరిస్తున్నారని రాహుల్ విమర్శించారు. రాష్ట్రంలో ముఖ్య శాఖలన్నీ తమ ఆధీనంలోనే ఉంచుకున్నారని

..మిగతా 2 లో



## చత్తీస్‌గఢ్ స్టార్ క్యాంపెయినర్‌గా బండి

- 40 మందితో జాబితా విడుదల
- మోడీ, అమిత్ షా పేర్లు కూడా..
- బండిని తెలంగాణ నుంచి తప్పించారా?
- ఆయన మద్దతు దారుల్లో విస్మయం

**విశాలభారతి, తెలంగాణ బ్యూరో:**

చత్తీస్‌గఢ్ అసెంబ్లీ ఎన్నికల్లో స్టార్ క్యాంపెయినర్‌గా బీజేపీ ఎంపీ బండి సంజయ్ కుమార్‌ను బీజేపీ అధిష్టానం ఎంపిక చేసింది. చత్తీస్‌గఢ్ అసెంబ్లీ ఎన్నికల్లో బండి సంజయ్ ప్రచారం చేయనున్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, నడ్డా, అమిత్ షా సహా 40 మందితో స్టార్ క్యాంపెయినర్ జాబితాను బీజేపీ విడుదల చేసింది. జేపీ నడ్డా నివాసంలో బీజేపీ తెలంగాణ కోర్ గ్రూప్ నేతల సమావేశం ముగిసింది. సమావేశంలో తరుణ్ ఛుగ్, ప్రకాష్ జవదేకర్, కిషన్ రెడ్డి, డీకే అరుణ, డా. కే. లక్ష్మణ్, బండి సంజయ్, ఈటెల పాల్గొన్నారు. తెలంగాణ అభ్యర్థుల ఎంపికపై కసరత్తు చేశారు. నడ్డాతో

..మిగతా 2 లో

# అబ్రహాంకు టికెట్ కట్?

- బీఫామ్ అందించని గులాబీ బాస్
- హుటాహుటిన తెలంగాణ భవన్ కు అబ్రహాం
- పట్టించుకోకుండా వెళ్లిపోయిన కేటీఆర్
- ఎమ్మెల్సీ చల్లా అనుచరుడికి టికెట్

**విశాలభారతి, హైదరాబాద్:**

బీఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యే అబ్రహాంకు టికెట్ వచ్చే పరిస్థితి లేదు. ఆయనను అభ్యర్థిగా ప్రకటించినప్పటికీ చివరి నిమిషంలో బీఫామ్ ఇవ్వలేదు. ఇక్కడ ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి అనచరుడికి టికెట్ ఇవ్వబోతున్నట్టు సమాచారం. జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలో రాజకీయ పరిణామాలు రాష్ట్రవ్యాప్తంగా ఆసక్తిరేపుతున్నాయి. బీఆర్ఎస్ అభ్యర్థి అబ్రహం అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకిస్తూ సొంతపార్టీలోనే అసమ్మతి తారస్థాయికి చేరుకోవడం.. ఎమ్మెల్యే వర్సెస్ ఎమ్మెల్సీ అన్నట్లు వార్ కొనసాగుతుండడం చర్చనీయాంశంగా మారాయి. అలంపూర్ ఎమ్మెల్యే అభ్యర్థిపై సందిగ్ధత కొనసాగుతోంది. బీఆర్ఎస్ ప్రకటించిన లిస్ట్‌లో అలంపూర్ ఎమ్మెల్యే అభ్యర్థిగా అబ్రహం పేరు ఉన్నా, ప్రస్తుతం ఆయనకు బీఫామ్ దక్కలేదు. అబ్రహాంకు కాకుండా వేరే అభ్యర్థికి బీఫామ్ ఇవ్వనున్నట్లు సమాచారం. ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి



అనుచరుడు విజేయుడుకు బీఫామ్ ఇచ్చే ఆలోచనలో అధిష్టానం ఉన్నట్లు తెలిసింది. మరో వైపు, తెలంగాణ భవన్‌కు వచ్చిన అబ్రహంను కలవకుండా కేటీఆర్ కారెక్కి వెళ్లిపోయారు. వచ్చే ఎసెంబ్లీ ఎన్నికల్లో హ్యాట్రిక్ విజయమే లక్ష్యంగా బీఆర్ఎస్ అధినేత అందరికంటే ముందుగా ఆగస్టు 21న అభ్యర్థులను ప్రకటించిన విషయం తెలిసిందే. ఉమ్మడి పాలమూరులో 14 స్థానాలుండగా.. అంతటా సిట్టింగ్ ఎమ్మెల్యేలకే అవకాశం కల్పించారు.



# కాంగ్రెస్ చోర్ టీమ్

- మీరు పవర్ లో ఉన్న దగ్గర పింఛన్ ఎంతిస్తున్నారు?
- రేవంత్ బీజేపీకి కోవర్ట్
- తన వర్గం ఎమ్మెల్యేలతో ఆ పార్టీలోకి వెళ్తారు
- గాంధీ భవన్ ను గాడ్సేకు అప్పగించారు
- రాహుల్ గాంధీకి మంత్రి కేటీఆర్ కౌంటర్స్

**విశాలభారతి, తెలంగాణ బ్యూరో:**

కాంగ్రెస్ లీడర్ రాహుల్ గాంధీ చేసిన కామెంట్స్‌కు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. బీఆర్ఎస్ ఎవరికీ బీ టీమ్ కాదన్న కేటీఆర్.. ఏ టూ జెడ్ స్కామ్‌లకు పాల్పడిన కాంగ్రెస్ సీ టీమ్ అని ఆరోపించారు. సీ టీమ్ అంటే చోర్ టీమ్ తప్ప మరొకటి కాదంటూ హస్తం పార్టీపై విరుచుకుపడ్డారు. పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డిని బీజేపీ కోవర్ట్‌గా ఆరోపించిన కేటీఆర్.. ఏదో ఓ రోజు ఉన్న కొద్ది మంది ఎమ్మెల్యేలతో రేవంత్ బీజేపీలోకి వెళ్లడం ఖాయమంటూ కాంగ్రెస్‌కు వార్నింగ్ ఇచ్చారు. గాంధీ భవన్‌ను గాడ్సేకు అప్పగించారంటూ తీవ్ర విమర్శలు చేశారు కేటీఆర్.

మనిషి జీవితంలోని ప్రతి దశను కవర్ చేసేలా బీఆర్ఎస్ పథకాలు అమలు చేస్తోందన్నారు కేటీఆర్. తెలంగాణ

..మిగతా 2 లో



## ప్రక్షాళన అంటే.. తప్పు ఒప్పుకున్నట్లేగా?

- ఇన్ని రోజులు 'టీఎస్‌పీఎస్సీ' తప్పే లేదన్నారు..
- ఓట్లు దండుకునేందుకు ప్రక్షాళన పాటందుకున్నరు..
- కేసీఆర్, కేటీఆర్ నిరుద్యోగ ద్రోహులుగా నిలిచిపోతారు
- వారి ఆగ్రహ జ్వాలల్లో బీఆర్ఎస్ దహనం ఖాయం
- వైఎస్సార్ తెలంగాణ పార్టీ చీఫ్ వైఎస్ షర్మిల

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

ఇన్ని రోజులు టీఎస్ పీఎస్సీ పారదర్శకంగా పని చేస్తుందని చెప్పి, ఇప్పుడు ప్రక్షాళన అంటున్నారంటే చిన్న దొర తప్పు ఒప్పుకున్నట్టే కదా? అని వైఎస్సార్ తెలంగాణ పార్టీ చీఫ్ షర్మిల గురువారం ఒక ప్రకటనలో ప్రశ్నించారు. ఓట్ల కోసం కేటీఆర్ చేస్తున్న వ్యాఖ్యలు దిగజారుడు రాజకీయాలకు నిలువెత్తు నిదర్శనమని ఆమె ఫైర్‌అయ్యారు. గతంలో పేపర్లు లీకై నిరుద్యోగులు రోడ్డెక్కి ధర్నాలు చేస్తున్నప్పుడు, ఉద్యోగాలు ఇవ్వండని

..మిగతా 2 లో



# బీజేపీకి కేసీఆర్ సపోర్ట్

మొదటిపేజీ తరువాయి

మండిపడ్డారు. పదేళ్లలో కేసీఆర్ ఏ ఒక్క హామీనైనా నెరవేర్చారా అంటూ ప్రశ్నించారు. డబుల్ బెడ్ రూం ఇళ్లు ఎంతమందికి ఇచ్చారని, రూ.లక్ష రుణ మాఫీ ఎంతమందికి చేశారో ప్రజలు ఆలోచించుకోవాలని అన్నారు. భూస్వాములు, ధనవంతులకు మేలు చేసేందుకే రైతు బంధు తెచ్చారని ధ్వజమెత్తారు. 'ధరణి' పేరుతో భూములు కంప్యూటరైజ్డ్ చేస్తున్నామని చెప్పి పేదల భూములను లాక్కున్నారని రాహుల్ ఆరోపించారు. ఒక్క కాళేశ్వరం ప్రాజెక్టులోనే రూ.లక్ష కోట్లు దోచుకున్నారని, ప్రాజెక్టులతో కేసీఆర్, గుత్తేదారులకే ప్రయోజనం కలిగిందని మండిపడ్డారు. సీఎం కేసీఆర్ లానే ప్రధాని మోదీ కూడా అబద్ధాలు చెప్పి గెలిచారని రాహుల్ గాంధీ ఆరోపించారు. పేదల ఖాతాల్లో రూ.15 లక్షలు వేస్తామని చెప్పారని, మరి అలా వేశారా.? అని ప్రశ్నించారు. ఏటా 2 కోట్ల ఉద్యోగాలు భర్తీ చేస్తామన్నారని, మరి ఉద్యోగాలు వచ్చాయా.? అని నిలదీశారు. గ్యాస్ ధరలు పెంచి మోదీ ప్రభుత్వం పేదలపై భారం వేసిందని విమర్శించారు. కర్ణాటకలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తోందని రాహుల్ చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలవుతోందన్నారు. ఆరు గ్యారెంటీలను అమలు చేసి తెలంగాణ ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటామని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. సింగరేణి గనులను అదానీకి అమ్మే ప్రయత్నం జరిగితే అడ్డుపడతామని, సింగరేణి ప్రైవేట్ పరం కాకుండా ఆపుతామని హామీ ఇచ్చారు. సభలో కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ మాణిక్ రావు ఠాక్రే, పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, సీనియర్ నేతలు ఉత్తమ్ కుమార్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**ఆర్మూర్ సభతో ముగింపు**

మరోవైపు, శుక్రవారం నిర్వహించనున్న ఆర్మూర్ సభతో తెలంగాణలో రాహుల్ గాంధీ బస్సు యాత్ర ముగియనుంది. నిజామాబాద్ జిల్లాలో 2 నియోజకవర్గాల్లో ఆయన యాత్ర రద్దైంది. ఢిల్లీకి అత్యవసరంగా వెళ్లాల్సి ఉండడంతో నిజామాబాద్ సభ వాయిదా పడినట్లు తెలుస్తోంది. ఆర్మూర్ సభ తర్వాత హైదరాబాద్ చేరుకోనున్న రాహుల్, శుక్రవారం సాయంత్రం ఢిల్లీకి బయలు దేరనున్నారు.



# కొండా సురేఖ కు స్వల్పగాయాలు

- **బైక్‌ర్యాలీలో పడిపోయిన సురేఖ**
- **క్షేమంగా ఉన్నాని, కార్యకర్తలకు పిలుపు**

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

జయశంకర్ భూపాలపల్లి నియోజకవర్గంలో రాహుల్ గాంధీ చేపట్టిన నిరుద్యోగ బైక్ ర్యాలీలో గురువారం కొండా సురేఖ బైక్ స్కిడ్ అయ్యి కింద పడిపోవడంతో స్వల్ప గాయాలయ్యాయి. వెంటనే ఆమెను నాయకులు, కార్యకర్తలు హాస్పిటల్ లో చేర్పించారు. ఈ సందర్భంగా కొండా సురేఖ మాట్లాడుతూ కార్యకర్తలు ప్రజలు ఎవరు కూడా అధైర్య పడవద్దని నాకు జరిగిన ఇన్సిడెంట్ చాలా చిన్నది అని చెప్పారు. చిన్న చిన్న దెబ్బలు తగలడం వలన గురువారం విశ్రాంతి తీసుకుని శుక్రవారం నుంచి ఎప్పటిలాగానే ప్రజలతో కలిసి నడుస్తానన్నారు. నాకేదో అయ్యిందని ప్రచారం జరిగినా.. ఎవరు కూడా నమ్మవద్దని, బాగానే ఉన్నాను స్కానింగ్ లో కూడా ఎలాంటి ప్రాబ్లం లేదు అని తేలిందన్నారు. మీ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీ స్కీమ్‌ల గురించి కాంగ్రెస్ పార్టీ చేసే కార్యక్రమాల గురించి ప్రచారం చేసి కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరు పనిచేయలని మాజీ మంత్రి కొండా సురేఖ కోరారు.

# కేసీఆర్.. మీది కుటుంబ పాలన కాదా?

మొదటిపేజీ తరువాయి

నలుగురు నవ్వి పోదురు నాకేమీ సిగ్గు అన్న తీరుగా తండ్రి కొడుకులు తుడుచుకొని, యథాతథంగా విపక్ష పార్టీలకే విషయం తెలియదు, తామే రాజకీయాలను కనిపెట్టినట్లు బిల్డప్ లు కొడుతున్నారు. ప్రజలను ఏమార్చేందుకు తిమ్మిని బమ్మి అని నమ్మిస్తూ పబ్బం గడుపుతున్నారు. ఓట్ల రాజకీయంలో ఆరితేరిన కేసీఆర్ బాటలో వాళ్ల పార్టీ నేతలు పయనిస్తున్నారు. తామేమి తక్కువా అంటూ.. కనిపించిన భూములను, కొండలను మాయం చేస్తున్నారు. చివరకు సంక్షేమ పథకాల్లోనూ కమీషన్ దందా నడుపుతూ శవాలమీద పేలాలు ఏరుకునే తీరుగా తయారయ్యారు. గత దశాబ్ద కాలంగా ఆకాశం నుంచి పాతాళం దాకా దోచుకున్న పార్టీ అధికార పార్టీ. ఈ విషయాలను కాంగ్రెస్, బీజేపీ నేతలు చెబుతున్నా కారు పార్టీకి బుద్ధి రావడం లేదు. అసలు తెలంగాణ ఇంకో పార్టీ అవసరమే లేదు అంటూ ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాలరాస్తున్నారు అధికార పార్టీ లీడర్లు.

**అధికార పార్టీ హామీలను విశ్వసించని ప్రజలు**

తమది ఉద్యమపార్టీ కాదు.. పక్కా రాజకీయ పార్టీ అని ఆనాడే ప్రకటించారు కేసీఆర్. అలాగే ఇప్పటివరకు వ్యవహరిస్తున్నారు. ఎమ్మెల్యే సీటుకు ఇంత పార్టీ ఫండ్ పేరిట వసూలు చేస్తున్నారు. బాగా బలిచిన వారికి సీట్లు కట్టబెట్టిన చరిత్ర బీఆర్ఎస్ పార్టీది. అనక వారికి మొండిచెయ్యి చూపం ఆపార్టీ నైజం అన్న విషయం తెలంగాణ మొత్తానికి తెలుసు. ఇవన్నీ మరిచిన అధికార పార్టీ గురివింద గింజ సామెత లెక్క పీసీసీ అధ్యక్షుడు పైసలు తీసుకున్నాడని ప్రజలను ఏమార్చే ప్రయత్నం చేస్తున్నారు. నిజానికి రేవంత్ వచ్చాకనే అధికార పార్టీ అవినీతి బాగోతాలు బయటికొచ్చిన విషయాన్ని తెలంగాణ సమాజం గుర్తుంచుకుంటుంది. ఎవరూ సీట్లు అమ్ముకున్నడొ, భూములు కబ్జా పెట్టిండ్రో.. మైనంపల్లిని అడిగితే చెబుతాడు. కాంగ్రెస్ నాయకులను తిడితే.. అధికార పార్టీ నేతలు పునీతలు కాలేరు. ప్రజలకు వాస్తవాలు అన్ని తెలుసన్న విషయాన్ని మరువద్దు. వాస్తవానికి కాంగ్రెస్ నేతలను చూస్తే.. కారు పార్టీ వణుకుతుంది. ఓటమి ఎదురవుతుందనే భయంతో కేసీఆర్, కేటీఆర్ ఆచితూచి వ్యవహారిస్తున్నారు. ఇప్పటికే సీట్లు ప్రకటించినా.. అసమ్మతి నేపథ్యంలో ప్రత్యామ్నాయాలను వెతుకుతున్నారు. ప్రగతి భవన్ వేదికగా బీఫారాల పేరిట రాజకీయాలు చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోని కాపీ కొట్టి ప్రజలకు తామే అధికంగా ఇస్తున్నామని గులాబీ బాస్ చెబుతున్నా.. ప్రజలు విశ్వసించడం లేదు. రాబోయే ఎన్నికల్లో అధికార పార్టీకి కర్రుకాల్చి వాత పెట్టేందుకు సిద్ధంగా ఉన్నారు.

# చత్తీస్‌గఢ్ స్టార్ క్యాంపెయినర్‌గా బండి

మొదటిపేజీ తరువాయి

భేటీకి ముందు జవడేకర్ నివాసంలో మధ్యాహ్నం నుంచి సుదీర్ఘ మంతనాలు జరిపారు.
తెలంగాణ నుంచి కేవలం బండి సంజయ్‌ను మాత్రమే ఛత్తీస్ గఢ్ ఎన్నికల ప్రకాచారంలో బీజేపీ ఉపయోగించుకుంటోంది. నడ్డాతో గంట తర్వాత మరోసారి తెలంగాణ బీజేపీ కోర్ కమిటీ సమావేశం కానుంది. కాగా బీజేపీ హైకమాండ్ నిర్ణయం పట్ల బండి సంజయ్ వర్గీయులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. బండి సంజయ్ ను తెలంగాణ రాష్ట్రంలో వాడుకోకుండా చత్తీస్ గఢ్ కు పంపించడం ఏమిటన్న చర్చ సాగుతోంది.

# రావి ఆకుపై విశాలభారతి లోగో

- **రావి ఆకుపై విశాల భారతి లోగో గీసిన లీఫ్ ఆర్టిస్ట్ గుండు శివ కుమార్..**

**నారాయణ్ ఖేడ్,విశాలభారతి :**

రావి ఆకుపై విశాల భారతి లోగోను ఆవిష్కరించి విశాల భారతి దినపత్రికకు మొదటి వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. నారాయణఖేడ్ పట్టణానికి చెందిన లీఫ్ ఆర్టిస్ట్ గుండు శివకుమార్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాల భారతి దినపత్రిక తెలంగాణ భాస, యాసతో అనతి కాలంలోనే అన్ని వర్గాల ప్రజల ఆదరాభిమానాలను చూరగొని ప్రజల గొంతుకగా నిలిచిందన్నారు. అనేక ప్రజా సమస్యలు తీరుస్తూ వారి జీవితాల్లో వెలుగులు నింపుతూ,విశాలభారతి పత్రిక అభ్యున్నతికి పాటుపడుతున్న యాజమాన్యానికి, సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.






# త్వరలో బీజేపీ అభ్యర్థుల ఫస్ట్ లిస్ట్

- **అభ్యర్థుల ఎంపికపై కసరత్తు షురూ**
- **ముఖ్య నేతలతో సమావేశమవుతాం**
- **రాజాసింగ్ వ్యవహారం పార్టీ అంతర్గత అంశం**
- **సస్పెన్షన్ ఎత్తివేస్తే పోటీలో ఉంటారు**
- **బీజేపీ స్టేట్ చీఫ్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి**

**విశాల భారతి, స్టేట్ బ్యూరో:**



బీజేపీ అభ్యర్థుల ఎంపికపై కసరత్తు ప్రారంభించామని, త్వరలోనే లిస్ట్‌ప్రకటిస్తామని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. ముఖ్యనేతలతో సమావేశమవుతామని, శుక్రవారం పార్టీ జాతీయ అధ్యక్షుడితో భేటీ ఉంటుందని తెలిపారు. సమయం ఇస్తే శుక్రవారం పార్లమెంట్ బోర్డు ముందుకి అభ్యర్థుల ఎంపిక అంశం తీసుకెళ్తామన్నారు. ఢిల్లీలో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇదిలా ఉండగా రాహుల్ గాంధీ ఎవరో రాసిచ్చిన పేపర్లు చదివారని మండిపడ్డారు. వాస్తవాలను వక్రీకరిస్తూ మాట్లాడారని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్‌కు బీజేపీ బీ టీం అంటూ రాహుల్ గాంధీ అబద్ధాలు మాట్లాడారని విమర్శలు చేశారు. జ్ఞాపకశక్తి తగ్గి, మతిమరుపుతో ఆయన మాట్లాడుతున్నారన్నారు. 2004 ఎన్నికల్లో టీఆర్ఎస్, కాంగ్రెస్ పొత్తు పెట్టుకొని అధికారాన్ని పంచుకున్నది వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. ఎవరితో ఎవరు కలిశారో తెలంగాణ ప్రజలకు తెలుసన్నారు. రాహుల్ రాజకీయ అవగాహన లేకుండా మోసపూరిత మాటలు మాట్లాడుతున్నారని కిషన్ రెడ్డి ఫైర్ అయ్యారు. 2014 ఎన్నికల్లో కాంగ్రెస్ లో గెలిచి చివరకు ఏ పార్టీలో చేరారో అందరికీ తెలుసని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్సే.. బీఆర్ఎస్ కు బీ టీం అని చెప్పుకొచ్చారు.



# భూపాల్‌రెడ్డి ఓటమి ఖాయమైంది

- **కాంగ్రెస్ నల్గొండ అభ్యర్థి , ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి**
- **సొంత గూటి బాటపడుతున్న కాంగ్రెస్ నాయకులు**
- **పాత నేతలకు 'హస్తం' కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానం**

**విశాల భారతి, నల్గొండ:**

నల్గొండలో గతంలో పార్టీని విడిచిన నేతలంతా ఒక్కరొక్కరుగా సొంతగూటి బాట పడుతున్నారు. దీంతో నల్గొండలో 'హస్తం' దూసుకుపోతుండగా.. 'కారు' కంగారులో పడింది. గురువారం నల్గొండ ఎంపీపీ సుమన్ తో పాటుగా అనేకమంది కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్‌స్టార్‌క్యాంపెయినర్ , భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి మాట్లాడుతూ బెదిరింపులతో బీఆర్‌ఎస్‌పార్టీలో చేర్చుకొని చేరిన తర్వాత మండల అభివృద్ధిని ఏ మాత్రం పట్టించుకోకుండా సొంత ప్రయోజనాలే చూసుకున్న బీఆర్‌ఎస్‌ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి ని మరోసారి నమ్మడానికి నల్గొండ ప్రజలు సిద్ధంగా లేరన్నారు. ఆయన ఓటమి ఇప్పటికే ఖాయమైందని, అందుకే పాత కాంగ్రెస్‌క్యాడర్ అంతా తిరిగి సొంత గూటికి వస్తున్నారన్నారు. రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే కావడంతో ఎవరూ అధైర్యపడొద్దు అని, మళ్లీ ఇందిరమ్మ రాజ్యం వస్తుందని, అందరికీ సంక్షేమ ఫలాలు అందుతాయని కోమటిరెడ్డి భరోసా కల్పించారు. ఇండ్లు లేని వారికి ఆనాడే ఎన్నో ఇందిరమ్మ ఇండ్లు కట్టించామని , రైతులకు పేదలకు , యువతకు అన్ని వర్గాల ప్రజల సంక్షేమం ఒక్క కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అవుతుందన్నారు. రాబోయే 40 రోజులకు కలిసి కట్టుగా కష్టపడితే కాంగ్రెస్‌అధికారంలోకి వస్తుంది. ఐదేండ్లు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందాం అని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

**డౌటే లేదు.. కాంగ్రెస్ రావడం ఖాయం**

'మా ఆరు గ్యారంటీ స్కీమ్‌లను కేసీఆర్ కాపీ కొట్టారు.. డౌటే లేదు కాంగ్రెస్ ప్రభుత్వం రావడం ఖాయం' అని కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. వేలంపాట పెట్టినట్టుగా తాము అనౌన్స్ చేసిన పథకాలే బీఆర్ఎస్ మేనిఫెస్టోలో పొందుపరిచారన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఇప్పుడున్న పరిస్థితి ప్రకారం 80 సీట్లు గెలుస్తామన్నారు. రాహుల్ గాంధీ , ప్రియాంకగాంధీ పర్యటన కాంగ్రెస్ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నింపుతోందని తెలిపారు. ప్రియాంక మాటలు మహిళలకు భరోసా ఇచ్చేలా ఉన్నాయన్నారు. కాంగ్రెస్‌లో గ్రూపు విభేదాలు లేవని.. అందరం కలిసి పనిచేస్తామని కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పష్టం చేశారు.



# ప్రశ్నాపత్రాలు జిరాక్స్ సెంటర్లలో అమ్ముకున్నారు?

- **తెలంగాణకు బీఆర్ఎస్ చేసిందేంటి?**
- **జోడోయాత్రతో ప్రజలకు భరోసా**
- **రాహుల్ ది త్యాగాల కుటుంబం**
- **మంథని బస్సుయాత్రలో పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి**

**విశాలభారతి, తెలంగాణ బ్యూరో:**

ప్రశ్నా పత్రాలు జిరాక్స్ సెంటర్లలో అమ్ముకున్న చరిత్ర బీఆర్ఎస్దని పీసీసీ చీఫ్ రేవంత్ విమర్శించారు. తెలంగాణకు బీఆర్ఎస్ చేసిందేమిటని మండిపడ్డారు. 60 ఏళ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చింది కాంగ్రెస్ పార్టీయేనని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి అన్నారు. గాంధీ కుటుంబం ఈ దేశం కోసం ఎన్నో త్యాగాలు చేసిందని గుర్తుచేశారు. మంథని కాంగ్రెస్ ఎన్నికల ప్రచార సభలో మాట్లాడిన ఆయన, నీళ్లు, నిధులు, నియామకాల పేరు చెప్పి సీఎం కేసీఆర్ ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. టీఎస్పీఎస్సీ ప్రశ్నపత్రాలను జిరాక్స్ సెంటర్లలో విక్రయించారని ధ్వజమెత్తారుస రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రతో ప్రజలకు అండగా నిలిచారని రేవంత్ రెడ్డి ప్రశంసించారు. ఇన్నేళ్లు ఎంపీ పదవుల్లో ఉన్నప్పటికీ ఆయనకు సొంత ఇల్లు లేదని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక రాష్ట్రం ఇవ్వకుంటే కేసీఆర్ కుటుంబం ఎక్కడ ఉండేదని ప్రశ్నించారు.?. ప్రత్యేక రాష్ట్రం ఇచ్చి తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చారని అన్నారు. ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ ఈ దేశం కోసం ప్రాణ త్యాగాలు చేశారని, నెహ్రూ స్వాతంత్ర్యం కోసం పోరాడి జైలుకెళ్లారని గుర్తు చేశారు. సీఎం కేసీఆర్ మరోసారి మాయ మాటలతో ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారని రేవంత్ రెడ్డి విమర్శించారు. తెలంగాణలో కుటుంబ పాలను స్వస్తి పలకాలని పిలుపునిచ్చారు. నాగార్జున సాగర్, శ్రీశైలం, నెట్టెంపాడు వంటి భారీ ప్రాజెక్టులు నిర్మించింది ఎవరని, హైదరాబాద్ కు ఐటీ ప్రాజెక్టులు, విమానాశ్రయం, మెట్రో రైలు మంజూరు చేసింది ఎవరు.? అని రేవంత్ నిలదీశారు. కేసీఆర్, కేటీఆర్ లకు వందల ఎకరాలు ఎక్కడ నుంచి వచ్చాయో చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ బస్సు యాత్ర తుస్సుమనడం ఖాయమని, తెలంగాణకు నెంబర్ వన్ విలన్ హస్తం పార్టీ అని మంత్రి కేటీఆర్ ట్విట్టర్ లో ఆరోపించారు. దీనిపై స్పందించిన రేవంత్ రెడ్డి కౌంటర్ ట్వీట్ ఇచ్చారు. 'నిస్సిగ్గు మాటలకు కేరాఫ్ అడ్రస్ కేటీఆర్. పదేళ్లు అధికారంలో ఉండి బీఆర్ఎస్, బీజేపీతో అంటకాగింది. కాంగ్రెస్ ఇచ్చిన గిరిజన వర్సిటీ, బయ్యారం ఉక్కుకు పాతరేసింది మీరే.' అంటూ ఘాటు రిప్లై ఇచ్చారు. కాంగ్రెస్ ఇచ్చిన ఐటీఐఆర్ ప్రాజెక్టును పాతాళానికి తొక్కింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని రేవంత్ రెడ్డి విమర్శించారు. విభజన చట్టంలోని హామీలను అమలు చేయలేని అసమర్థులని, అలాంటి వారి పాలన ఇక తెలంగాణకు అవసరం లేదని ట్విట్టర్ లో విమర్శించారు

# కాంగ్రెస్ చోర్ టీమ్

మొదటిపేజీ తరువాయి

భవన్‌లో జరిగిన వికలాంగుల కృతజ్ఞత సభలో పాల్గొన్న కేటీఆర్ రాబోయే ఎన్నికల్లో ఒక్కొక్కరు పది మందిని బీఆర్ఎస్‌కు ఓటు వేసేలా ప్రోత్సహించాలన్నారు. గడిచిన తొమ్మిదన్నరేళ్లలో వికలాంగుల పింఛను కోసం రూ.10 వేల 300 కోట్లు ఖర్చు చేశామన్నారు. దాదాపు 5 లక్షల 65 వేల మందికి లబ్ధి చేకూర్చామన్నారు.కాంగ్రెస్ పాలిత ఛత్తీస్‌గఢ్‌లో వికలాంగుల పింఛను కేవలం రూ.200 మాత్రమే ఇస్తున్నారని, లబ్ధిదారులు కూడా లక్షా 25 వేల మందేనని చెప్పారు. ఇక బీజేపీ పాలిత గుజరాత్‌లో కేవలం 47 వేల 34 మంది వికలాంగులకు నెలకు రూ.600 నుంచి వెయ్యి పింఛను ఇస్తున్నారని చెప్పారు. వికలాంగులకు మరింత మంచి చేసేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు కేటీఆర్. తెలంగాణ దశాబ్ధి పండుగ సందర్భంగా రూ.3 వేల పింఛన్ రూ.4,016కు పెంచిన విషయాన్ని గుర్తు చేశారు. కేసీఆర్ మరోసారి సీఎం అయితే ఆ మొత్తాన్ని రూ. 6,016 కు పెంచుతామని హామీ ఇచ్చారు.

# ప్రక్షాళన అంటే.. తప్పు ఒప్పుకున్నట్లేగా?

మొదటిపేజీ తరువాయి

నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకున్నప్పుడు పలకలేదని, ఇప్పుడు జాబ్ క్యాలెండర్ ఇస్తామని బొంకుతున్నాడని మండిపడ్డారు. బోర్డు పారదర్శకంగా పని చేస్తోందని ప్రకటించి, పరీక్షల నిర్వహణలో లోపాలు జరగలేదని చెప్పి, ఇప్పుడు తప్పు జరిగిందని సర్వీస్ కమిషన్ ప్రక్షాళన అనడంపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇన్ని డ్రామాలు ఓట్ల కోసమే కదా? అని షర్మిల నిలదీశారు. ఇన్ని రోజులు టీఎస్ పీఎస్సీలో జరిగిన అవకతవకలు నిజం కాదా ? అని ప్రశ్నించారు. పరీక్ష పేపర్లు అమ్ముకున్నారన్నదే వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఏండ్ల తరబడి నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడి, ఇప్పుడు నిరుద్యోగులపై ప్రేమ కురిపిస్తున్నారని ఆమె ఫైరయ్యారు. ఇప్పటికైనా తప్పు ఒప్పుకొని తెలంగాణ బిడ్డలకు క్షమాపణలు చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. నిరుద్యోగుల బలిదానాలపై అధికార పీఠం ఎక్కి నిరుద్యోగులను నిండా ముంచిన దుర్మార్గులని ధ్వజమెత్తారు. ఇంటికో ఉద్యోగం, నిరుద్యోగ భృతి అంటూ బీఆర్ఎస్ చేసిన మోసాలు చాలని, ఈ నిరుద్యోగుల ఆగ్రహ జ్వాలల్లోనే మీ ప్రభుత్వం మంట కలిసిపోతుందని ఫైరయ్యారు. తెలంగాణ చరిత్రలో నిరుద్యోగ ద్రోహులుగా నిలిచిపోతారని పేర్కొన్నారు.



## పార్టీ గెలుపు కోసం కృషి చేయాలి

- నాగార్జున సాగర్ ఎమ్మెల్యే భగత్

**హాలియా, విశాల భారతి:** బిఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నాగార్జున సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ అన్నారు.హాలియా పట్టణం లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని వివిధ మండలాల బూత్ ఇన్చార్జిల సన్నాహక సమావేశానికి ఎమ్మెల్యే భగత్, ఎన్నికల ఇంచార్జ్ ట్రైకార్ చైర్మన్ రాంచందర్ నాయక్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భగత్ మాట్లాడుతూ బిఆర్ ఎస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, బిఆర్ఎస్ పార్టీ మానిఫెస్టోలో ప్రకటించిన పథకాలను గూర్చి వివరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు,ఎంపీపీ మంచికంటి వెంకటేశ్వర్లు, మండల పార్టీ అధ్యక్షులు గజ్జెల చెన్నారెడ్డి, పిడిగం నాగయ్య, మండల రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు గజ్జెల లింగారెడ్డి, వైస్ ఎంపీపీ వజ్జ ధనుంజ, రామగిరి చంద్ర శేఖర్ రావు, బిక్ష్య నాయక్, యనమల సత్యం, ఎంపీటీసీ లు,సర్పంచ్ లు, వివిధ మండలాల ప్రజా ప్రతినిధులు, బిఆర్ ఎస్ పార్టీ శ్రేణులు, బూత్ ఇంచార్జిలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సకల జనులు కలిసి సాధించుకున్న తెలంగాణ

- తెలంగాణ ద్రోహులకు తెలంగాణ ప్రేమికులకు జరుగుతున్న ఎన్నిక
- నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విలేకరుల సమావేశం



**ఆర్మూర్, విశాల భారతి:**తెలంగాణ రాష్ట్రాన్ని సకలజనులు సబండవర్గాలు కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను అభివృద్ధి చెందకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులు అడ్డుపడుతున్నారని ఆర్మూర్ మండలం అంకాపూర్ లోని ఎమ్మెల్యే జీవన్ రెడ్డి నివాసంలో నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత గురువారం పాత్రికేయుల సమావేశంలో అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ పై హాట్ కామెంట్స్ చేశారు. రాహుల్ గాంధీ ఎన్నికల ప్రచారానికి వచ్చేటప్పుడు పార్టీ వారు రాసిన స్క్రిప్టను సరిగా చూసుకొని చదవాలని ఎద్దేవా చేశారు. రాహుల్ గాంధీ రాష్ట్ర పర్యటన చేసేటప్పుడు ఆ రాష్ట్రంలో స్థానికంగా ఉన్న సమస్యలను అడిగి తెలుసుకొని మాట్లాడితే బాగుంటుందని అన్నారు. కుటుంబ పాలనపై మాట్లాడే హక్కు రాహుల్ గాంధీకి లేదని స్పష్టం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ లక్ష కోట్లతో నిర్మిస్తే లక్ష కోట్లు అవినీతి జరగడం ఏంటని అన్నారు. ఆర్మూర్లో రైతులను అడిగితే కాళేశ్వరం ద్వారా నీళ్లు ఏ విధంగా వస్తున్నాయో చెబుతారని సూచించారు. కాంగ్రెస్ హయాంలో ఎస్ ఆర్ ఎస్ పి నిర్మించడానికి 60 ఏండ్లు పడితే కాళేశ్వరాన్ని అతి తక్కువ సమయంలో నిర్మించిన వ్యక్తి కెసిఆర్ అని అన్నారు. దాదాపుగా గుత్ప ఎత్తిపోతల పథకంకు దాదాపుగా 350 కోట్లు ఖర్చుపెట్టి బాగు చేశామని అదేవిధంగా ఫతేపూర్, కంఠం ,చిక్లి, మచ్చర్ల , మాక్లూర్,లిఫ్టుల కోసం 25 కోట్లను పెట్టి పనులను ప్రారంభించామని అన్నారు. 150 చెరువులను బాగు చేసి కాళేశ్వరంతో అనుసంధానం చేసి చెరువులను నింపడం ద్వారా మత్తడి దుంకుతున్నాయని రైతన్నల ముఖంలో సంతోషాన్ని చూస్తున్నామని అన్నారు.

**రైతులను ఆగం చేయాలని చూస్తున్నారు:**

తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తర్వాత అనేక కార్యక్రమాలు చేశాం. అందులో భాగంగా రైతులకు ధరణి ద్వారా రైతు హక్కులను కల్పించాం. కాంగ్రెస్ నాయకులు అధికారంలోకి వస్తే ధరణి తీసేస్తామని అంటున్నారు. ధరణి తీసివేస్తే రైతుల రైతు హక్కులు ఎలా ఉంటాయని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే రైతులకు మూడు గంటల కరెంటు ఇస్తామని అదేవిధంగా కర్ణాటక మంత్రి 5 గంటలు ఇస్తామని అంటున్నారు. రైతులు ఆలోచన చేసి ఉచితంగా నాణ్యమైన 24 గంటల కరెంటు ఇస్తున్న ఏకైక పార్టీ బి ఆర్ ఎస్ కు అండగా ఉండాలని తెలిపారు.

**తెలంగాణ రాష్ట్రాన్ని ఆలస్యంగా ఇవ్వడం ద్వారానే నష్టం:**

తెలంగాణ రాష్ట్రం ఏర్పడడానికి కాంగ్రెస్ పార్టీ ఆలస్యం చేయడం వలనే 1969 లో 369 మంది తెలంగాణ బిడ్డలను బలి తీసుకున్నారని గుర్తు చేశారు. 2004 ఉద్యమ సమయంలో ఎంతోమంది బిడ్డలను కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఆర్మూర్ ఎమ్మెల్యే పియుసి చైర్మన్ బి ఆర్ ఎస్ నిజామాబాద్ పార్టీ అధ్యక్షులు జీవన్ రెడ్డి, రాష్ట్ర మార్క్ ఫెడ్ చైర్మన్ మారా గంగా రెడ్డి, హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ మధు శేఖర్, ఆర్మూర్ మున్సిపల్ చైర్ పర్సన్ పండిట్ వినీత పవన్, వివిధ గ్రామాల సర్పంచులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ బీసీలకు 34 ఎమ్మెల్యే టికెట్లు ఇవ్వాలి

- ఓబీసీ సెల్ రాష్ట్ర నాయకుడు తండు శ్రీనివాస్ యాదవ్

**సూర్యాపేట, విశాల భారతి:** తెలంగాణ రాష్ట్రములో కాంగ్రెస్ పార్టీ బిసిలకు 34 అసెంబ్లీ టిక్కెట్ లు ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఒబిసి సెల్ నాయకులు తండు శ్రీనివాస్ యాదవ్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రం లో ని తన నివాసంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉదయ్ పూర్ డిక్లరేషన్ ప్రకారం తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో బిసిలకు రెండు అసెంబ్లీ టిక్కెట్ లు కేటాయించాలని ఆయన టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి కి విజ్ఞప్తి చేశారు. ఉమ్మడి నల్గొండ, ఖమ్మం, మహబూబబాద్ జిల్లాలలో బిసిలకు టిక్కెట్ లు ఇవ్వలేదని, పలు జిల్లాలలో ఇతర పార్టీ ల నుండి కాంగ్రెస్ పార్టీ లో చేరిన వారికి ఎమ్మెల్యే టిక్కెట్ లు ఇస్తున్నారని, మొదటినుండి కాంగ్రెస్ పార్టీ లో పనిచేస్తున్న అసలు సిసలైన కాంగ్రెస్ వాదులకు టిక్కెట్ లు ఇవ్వాలని అన్నారు. బిసిలకు తెలంగాణ రాష్ట్రములో కనీసం 34 టిక్కెట్ లు ఇవ్వాలని, లేని పక్షంలో పార్టీ కి బిసి సమాజం దూరమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ బిసి సెల్ నాయకులు బెంజారపు రమేష్, పంత నర్సయ్య, గుంటి సైదులు ముదిరాజ్, బిసి నాయకులు పాల్గొన్నారు.



## బీఎస్పీ టికెట్ పాత్రికేయులకే ఇవ్వాలని కోరిన జర్నలిస్ట్ శ్రీనివాస్

**బెల్లంపల్లి, విశాల భారతి:**అసెంబ్లీ ఎన్నికల్లో అన్ని వర్గాల వారికి బహుజన సమాజ్ పార్టీ న్యాయం చేయడం గమనర్హం. బెల్లంపల్లి నియోజకవర్గం నుండి జర్నలిస్ట్ (పాత్రికేయులకు) కూడా ఒక టికెట్ కేటాయించాలని కాగజ్ నగర్ పార్టీ కార్యాలయంలో బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ కి వినతి పత్రం, బయోడాట ఇవ్వడం జరిగింది. సమాజంలో జర్నలిస్టల పాత్రను గుర్తించి టికెట్ కేటాయించాలని జర్నలిస్ట్ శ్రీనివాస్ కోరారు. ఈ విషయంపై పరిశీలించి ప్రజల్లో ఉన్నవారికి ఇస్తామని అన్నారు.



## బిఆర్ఎస్ తోనే అభివృద్ధి సాధ్యం

- రైతుబంధు మండలాధ్యక్షులు కల్వకుంట్ల గోపాల్ రావు

**ముస్తాబాద్, విశాల భారతి:**బిఆర్ఎస్ ను మరోమారు గెలిపిస్తేనే కావలసిన అభివృద్ధి సాధ్యపడుతుందని రైతుబంధు మండలాధ్యక్షులు కల్వకుంట్ల గోపాల్ రావు అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. గత పది ఏళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వంలో సాధించిన ప్రగతి, నియోజకవర్గ అభివృద్ధిని చూసి ప్రజలు ఓటు వేయాలన్నారు. ఇతర ప్రభుత్వాల్లో కాకుండా బిఆర్ఎస్ ప్రభుత్వంలో చేపట్టిన పనులు శాశ్వతంగా నిలిచిపోతాయన్నారు. మంత్రి కేటీఆర్ వల్లనే నియోజకవర్గ అభివృద్ధి జరిగిందన్నారు. పార్టీ ప్రవేశపెట్టిన మేనిఫెస్టో నిరుపేదలందరికీ ఓ వరంలా ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందించే విధంగా ఉందన్నారు. సిరిసిల్లలో జరిగిన ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేసినందుకు కార్యకర్తలకు, మహిళలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఎద్దండి నర్సింహారెడ్డి, కనమేని శ్రీనివాస్ రెడ్డి, అన్వర్, మెంగని మనోహర్, శీలం స్వామి, బైతి నవీన్, జహంగీర్, బాలయ్య, గున్నాల రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## మంత్రిని పరామర్శించిన ఆర్మూర్ కాంగ్రెస్ నేత

**ఆర్మూర్, విశాల భారతి:**రోడ్లు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి మాతృమూర్తి వేముల మంజులమ్మ గత వారం రోజుల క్రితం మరణించిన సంగతి తెలిసిందే. గురువారం ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి మంత్రిని వేల్పూర్ లోని వారి స్వగృహంలో పరామర్శించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. భగవంతుడు వారి కుటుంబానికి మనో ధైర్యాన్ని ఇవ్వాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రచార కమిటీ సభ్యులు కొలవెంకటేష్, మురళీధర్, మోహన్, భగవత్, అభినవ్, భూపేందర్ ,రాజ్ కుమార్ ,ప్రసాద్, శ్యామ్, శివ ,తదితరులు పాల్గొన్నారు



## భారతీయ జనతా యువమోర్చా మండల కార్యదర్శి నియామకం

**ఆర్మూర్, విశాల భారతి:**భారతీయ జనతా యువమోర్చా మండల ప్రధాన కార్యదర్శి బాద్గుణ గ్రామానికి చెందిన పురుషోత్తం రెడ్డిని నియమించారు. గురువారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ తనను మండల ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు ఆర్మూర్ నియోజకవర్గ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. పార్టీ కోసం క్రమశిక్షణగా పని చేసిన రోజునే పదవులు వాటంతట అవి వస్తాయని తెలిపారు. రానున్న సార్వత్రిక ఎన్నికలలో యువకులు పార్టీ కోసం కష్టపడాలని అన్నారు.




## అయాన్ తాజ్ ను సన్మానించిన టాలెంట్ డాన్స్ అకాడమీ మాస్టర్స్

**బెల్లంపల్లి, విశాల భారతి:**ప్రపంచ కూచిపూడి నృత్య దినోత్సవం సందర్భంగా టాలెంట్ నృత్య కళానిలయం వారి ఆధ్వర్యంలో బతుకమ్మ, దసరా పండుగ సందర్భంగా నృత్య కళా వైభవ కార్యక్రమలో పలు రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి, ఇంటర్నేషనల్ అవార్డు పొందిన బెల్లంపల్లి పట్టణానికి చెందిన లిటిల్ స్టార్ అయాన్ తాజ్ ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులతో పాటు టాలెంట్ డాన్స్ గ్రాండ్ మాస్టర్ జూపాక గోపి , సీనియర్ డ్యాన్స్ మాస్టర్స్ రాంబాబు, రమణ తదితరులు పాల్గొన్నారు..



## రాహుల్ గాంధీ కార్నర్ మీటింగ్ ను విజయవంతం చేయాలి

- కాంగ్రెస్ మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి

**బాల్కొండ, విశాల భారతి:** బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండల కేంద్రంలో నేడు ఏర్పాటు చేసిన రాహుల్ గాంధీ కార్నర్ మీటింగ్ కార్యక్రమానికి వేలాదిగా తరలిరావాలని కాంగ్రెస్ మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి పిలుపునిచ్చారు. మోర్తాడ్ బస్టాండ్ వద్ద కార్నర్ మీటింగ్ స్థలాన్ని ఆయనతో పాటు ఏఐసిసి సెక్రెటరీ విష్ణునాథన్ పరిశీలించారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ పది సంవత్సరాల పాటు కేసిఆర్ ప్రజలను మోసం చేశారని, ఇక మళ్ళీ మోసపోవద్దని, అవినీతి పాలన నుండి ప్రజలు విముక్తి చెందాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు ప్రజల కోసం ప్రకటించిందని చెప్పారు. మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతీ నెల ప్రతీ మహిళా ఖాతాలో 2500, 2లక్షల రుణ మాఫీ, పంటలకు మద్దతు ధర వంటి గ్యారంటీలను కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అమలు చేస్తుందని తెలిపారు. ఈ కార్నర్ మీటింగ్ కార్యక్రమానికి రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి, పీసీసీ నాయకులు విచ్చేస్తున్నారని తెలిపారు. బాల్కొండ నియోజకవర్గంలోని మహిళలు,రైతులు,యువకులు పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు అన్వేష్ రెడ్డి,అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, బ్లాక్ అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వాహనాన్ని తనిఖీ చేసిన ఎన్నికల అధికారులు



**నారాయణఖేడ్, విశాల భారతి:**ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున మనురు మండలంలోని డోవూరు శివారులోని చెక్ పోస్ట్ వద్ద ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి వాహనాన్ని ఎన్నికల కమిషన్ అధికారులు తనిఖీ చేసారు .




## తేనెటీగల పెంపకంతో అధిక లాభాలు...

- రెండు గ్రామాల్లో తేనెటీగల పెంపకం పై అవగాహన..
- నాబార్డ్ సేవలను అభినందిస్తున్న మండల ప్రజలు..

**చొప్పదండివిశాలభారతి:**తేనెటీగల పెంపకంతో అధిక లాభాలు సాధించవచ్చని, దీంతో ఆర్థిక అభివృద్ధి సాధించాలని బి ఫ్రెస్ రిసోర్స్ పర్సన్ యక్షిత్ అన్నారు. కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలంలోని కాట్నపల్లి, సాంబయ్యపెల్లి గ్రామాలలో తేనెటీగల పెంపకం పైన క్షేత్రస్థాయి అవగాహన కార్యక్రమాన్ని నాబార్డ్ వారి సౌజన్యంతో జన వికాస గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో బి ఫ్రెస్ రిసోర్స్ పర్సన్ యక్షిత్ మాట్లాడుతూ తేనెటీగల పెంపకం, వాటి జీవన విధానం తేనెటీగలలో మూడు రకాల ఈగలు ఉంటాయని, ఒకటి రాణి డ్రోన్ ఈగ,కూలీగా ఈ కూలీ ఈగలు వీటి 1 జీవితకాలం 45రోజులు ఉంటుందన్నారు. డ్రోని ఈగ జీవితకాలం 90రోజులు ఉంటుందని, రాణి ఈగ జీవితకాలం 36నెలలు ఉంటుందని.. రాణిగా తేనె బాక్స్ లోనే ఉంటుందని అన్నారు. ఈ తేనె ధార విలువ ఆధారిత ఉత్పత్తులు మైనం తయారీ, సభ్యుల తయారీ షాంపూల తయారీ వీటితోపాటు కాస్మటిక్ రంగంలో ఉపయోగపడుతుందన్నారు. అలాగే గుమ్లాపూర్ ఎపిఓ ద్వారా కాట్నపల్లి, సాంబయ్యపల్లి, మల్లన్న పల్లి, గుమలాపూర్ ఈ నాలుగు గ్రామాల్లోని స్వశక్తి సంఘ సభ్యుల ద్వారా తేనె బాక్సులను ఖాదీ బోర్డు ద్వారా 35శాతం సబ్సిడీకి పీఎం ఫ్ఎం ఈ ప్రైమ్ మినిస్టర్ ఫార్మలేషన్ ఆఫ్ మైక్రో ఎంటర్ ప్రూ నర్ ద్వారా సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జనవికాస గ్రామీణ అభివృద్ధి సంస్థ కార్యదర్శి పెండ్లి సంపత్ కుమార్, జనవికాస ప్రతినిధులు రాజు, సోమేశ్, సుజాత వీరితోపాటు అగ్రికల్చర్ రిసోర్స్ పర్సన్ శ్రావ్యా, సాంబయ్య పల్లి ఉపసర్పంచ్ కాల్వ రమ్య, కాటన్ పల్లి సాంబయ్య,సిఏలు కవిత,శారద,స్వశక్తి సభ్యులు పాల్గొన్నారు.



## అక్టోబర్ వరకు వంద శాతం పన్నులు వసూలు చేయాలి...

- మోడల్ కోడ్ ఉన్నందున ఫ్లెక్సీలు, వాల్ రేటింగ్స్ తొలగించాలి.
- గ్రామపంచాయతీలో ఏలాంటి తీర్మానాలు చేయొద్దు.

**చిగురుమామిడి, విశాల భారతి:**అక్టోబర్ వరకు 100శాతం పన్నులను ప్రతి గ్రామపంచాయతీ వసూలు చేయాలని జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య తెలిపారు. మొబైల్ యాప్ లో భాగంగా గురువారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం రేకొండ గ్రామాన్ని సందర్శించారు. అనంతరం చిగురుమామిడి మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన గ్రామపంచాయతీ కార్యదర్శుల, కారోబార్ లతో సమావేశమై మాట్లాడారు. ప్రస్తుతం చిగురుమామిడి మండలంలో 64శాతం పన్నులు వసూలు అయిందని, ఎవరు నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా అక్టోబర్ వరకు 100శాతం వసూలు చేయాలని పేర్కొన్నారు. మోడల్ కోడ్ అమలులో ఉన్నందున గ్రామాల్లో ఫ్లెక్సీలు,వాల్ రైటింగ్స్ ఎన్నికల కోడ్ నిబంధనల ప్రకారం ఉన్నాయా లేవా అన్నది చెక్ చేయాలని కార్యదర్శులకు సూచించారు. ఎన్నికల కోడ్ ను ఉల్లంఘించి గ్రామపంచాయతీలలో ఎలాంటి తీర్మానాలు చేయరాదని, తీర్మానాలు చేస్తే చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారని చెప్పారు. ఈ సమావేశంలో ఎంపీడీవో మామిడి నరసయ్య,మండల పరిషత్ సూపరిండెంట్ కాజా మొయినుద్దీన్,ఎంపీఓ శ్రవణ్ కుమార్, గ్రామపంచాయతీలో కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఏరియా ఆసుపత్రి తరలించే దిశగా ప్రయత్నాలు

■ ఏఐటీయూసి ఆధ్వర్యంలో పోరాటాలు




**బెల్లంపల్లి, విశాల భారతి:**ఏఐటియూసి ఆధ్వర్యంలో బెల్లంపల్లి సింగరేణి ఏరియా హాస్పిటల్ లో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సింగరేణి ఏరియా హాస్పిటల్ ఫిట్ సెక్రటరీ డి ఆర్ శ్రీధర్ మాట్లాడుతూ సింగరేణి ఏరియా హాస్పిటల్ లో ఎక్కడ లేనటువంటి అన్ని రకాల పరికరాలు బెల్లంపల్లి హాస్పిటల్లో ఉన్నప్పటికీ పేషెంట్లను అడ్మిట్ చేసుకోక ఔట్ పేషెంట్ గా ట్రీట్ మెంట్ చేసి ఇంటికి పంపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గైనకాలజిస్ట్ వచ్చి ఆరు నెలలు అయినప్పటికీ మూడు నెలలు లీవ్ లో ఉన్నారని మిగతా మూడు నెలలు డ్యూటీ చేసినప్పటికీ ఒక్క పేషెంట్ ను కూడా అడ్మిట్ చేయలేని పరిస్థితి నెలకొంది. డ్యూటీ సక్రమంగా చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని.. వచ్చిన పేషెంట్లను రామకృష్ణ పూర్ ఏరియా హాస్పిటల్ కి వెళ్ళాలని సూచిస్తున్నారని పేర్కొన్నారు. ఇంతకుముందు వారానికి ఒకరోజు స్కిన్, చేస్టు ఫిజిషన్, డెంటిస్ట్, సైకాలజిస్ట్ స్పెషలిస్టు డాక్టర్లు వచ్చేవారని 8 నెలల నుండి రాకుండా అడ్డుకుంటున్నారని గత వారం మేము గట్టిగ అడగడంతో మళ్ళీ రావడం జరుగుతుందని తెలిపారు. దీనికి కారణం ఇక్కడ ఉన్న గుర్తింపు సంఘం నాయకులు యజమాన్యం కుమ్మక్కై నిర్లక్ష్యం వాయిస్తున్నారని రిటర్మెంట్ అయినా స్టాఫ్ నర్స్ స్థానంలో రిక్రూట్ చేయడం లేదని కనీసం ఔట్సోర్సింగ్ నర్స్ రిక్రూట్ చేయాలని తెలిపినప్పటికీ పట్టించుకోవడంలేదని హాస్పిటల్ మొత్తానికి ఒకే వార్డుగా కుదించి మిగతా వార్డుల ను బందు చేసి పేషెంట్లు రావడం లేదని చెప్పడం శోచనీయమని అన్నారు. ఇలాగే కొనసాగితే సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ( ఏ ఐ టి యూ సి) అధ్వర్యంలో పోరాటాలు నిర్వహించి తగిన విధంగా యజమానికి బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి కామ్రేడ్ దాగం మల్లేష్,వైస్ ప్రెసిడెంట్ బియ్యాల వెంకటస్వామి, సీనియర్ నాయకుడు కామ్రేడ్ చిప్ప నరసయ్య, ఏరియా హాస్పిటల్ ఫిట్ సెక్రటరీ కామ్రేడ్ డిఆర్ శ్రీధర్, అసిస్టెంట్ సెక్రటరీ కామ్రేడ్ పుట్ట శ్రీనివాస్, బెల్లంపల్లి పట్టణ కార్యదర్శి కామ్రేడ్ ఆడపు రాజమౌళి, సహాయ కార్యదర్శి కామ్రేడ్ కొంకుల రాజేష్, బియ్యాల ఉపేందర్ ( ఏ ఐ టి యూ సి), బెల్లంపల్లి అధ్యక్షుడు కామ్రేడ్ ఎల్తూరు శంకర్, ఏరియా హాస్పిటల్ ఉపాధ్యక్షుడు కామ్రేడ్ రత్నం, ఐలయ్య (డి హెచ్ పి ఎస్), జిల్లా నాయకుడు కామ్రేడ్ రత్నం, రాజం ఏరియా హాస్పటల్ నాయకులు ఇ.పద్మ, నాగరత్నం, కుంట ప్రకాష్ రెడ్డి, సారయ్య బిరుదు, పోషం ఏరియా హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ను గెలిపించుకుందాం..

■ విద్యార్థుల సమస్యలను తీర్చుకుందాం

**ఆమనగల్లు, విశాల భారతి:**టీపీసీసీ ఆధ్వర్యంలో ఏఐసీసీ నాయుకురాలు సోనియా గాంధీ ప్రకటించిన 6 గ్యారంటీ స్కీముల గడపగడపకు ప్రచారంలో భాగంగా కడ్తాల్ మండల పరిధిలోని వాసుదేవ్ పూర్ గ్రామంలో ప్రచార కార్యక్రమాన్ని ఎన్ఎస్యుఐ నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్యుఐ మండల అధ్యక్షుడు శాబ్బుద్దిన్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా కెసిఆర్, ప్రభుత్వం తమ కల్లబొల్లి మాటలతో మోసాపూరితమైన హామీలతో విద్యార్థులను నిరుద్యోగులను మోసం చేశారన్నారు. రాబోయే ప్రభుత్వము కాంగ్రెస్ పేదల ప్రభుత్వమనీ, అధికారంలోకి రాగానే విద్యార్థులకు, నిరుద్యోగులందరికీ న్యాయం చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన మేనిఫెస్టో గడప గడపకు తిరిగి వివరించారు.ఈ కార్యక్రమంలో వాసుదేపూర్ తండా సర్పంచ్ రవి ,మాజీ సర్పంచ్ నరేందర్ , విఠల్, వినోద్, పురుషోత్తం,శ్రీను,ఎన్ ఎస్ యు ఐ మండల ప్రధాన కార్యదర్శి దర్శన్, ముద్వెన్ గ్రామ అధ్యక్షుడు ప్రవీణ్, క్రాంతి,జేశ్వంత్, విజయ్, చరణ్ , శేఖర్,దినేష్, తదితరులు |పాల్గొన్నారు



# ప్రజా ఆశీర్వాదం లేని పార్టీలు బీజేపీ, కాంగ్రెస్

**ఆమనగల్లు, విశాల భారతి :**తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు ప్రజా ఆశీర్వాదం లేదని కల్వకుర్తి బిఆర్ఎస్ అభ్యర్థి జైపాల్ యాదవ్ అన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో లేని కాంగ్రెస్ ప్రకటించిన 6గ్యారంటీలను ఏ విదంగా అమలుపరుస్తారు అని ప్రశ్నించారు. గురువారం మాడ్గుల మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అధ్యక్షులు జైపాల్ రెడ్డి సమక్షంలో ప్రజా ఆశీర్వాద సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీజేపీకి ఒక్క సీటు కూడా రాదని ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రకటించిన మ్యానిఫెస్ట్ ను చూసి బీజేపీ, కాంగ్రెస్ నాయకులకు లాగులు తడుస్తున్నాయని అన్నారు. 40రోజుల పాటు ప్రతి బిఆర్ఎస్ కార్యకర్త కృషి చేసి కల్వకుర్తి సీటును ముఖ్యమంత్రికి కానుకగా ఇద్దామన్నారు. మాడ్గుల మండలంలో 300మందికి దళిత బందు, 800మందికి గృహలక్ష్మి పథకాలను అమలు పరిచామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శంకర్ నాయక్, మండల సర్పంచుల సంఘము అధ్యక్షులు జంగయ్య గౌడ్, ఏఎంసీ డైరెక్టర్లు నిరంజన్, సుభాష్,మాజీ ఎంపీపీ జైపాల్ నాయక్,సర్పంచులు పుష్పలత జంగయ్య,యాది రెడ్డి,యాదయ్య,ఎంపీటీసీ బ్రహ్మం నాయకులు లాలయ్య గౌడ్,వెంకటేశ్వర్లు,రాజవర్ధన్, ధర్మా రెడ్డి, రమేష్, విష్ణు, వరుణ్ తదితరులు పాల్గొన్నారు



# తెలంగాణలో మరోసారి విజయం బీఆర్ఎస్ దే

■ కల్వకుర్తిలో బిఆర్ఎస్ జెండా ఎగురావేద్దాం

**ఆమనగల్లు, విశాల భారతి:** తెలంగాణలో మరోసారి విజయం బీఆర్ఎస్ పార్టీదే అని మాజీ ఎంపిపి సిఎల్ శ్రీనివాస్ యాదవ్ అన్నారు. తలకొండపల్లి మండలంలోని చీపునుంతల గ్రామంలో ర్యాలీ నిర్వహించి ఇంటిఇంటికి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ప్రచారంలో ఆయనతో పాటు మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్, ఆమనగల్లు మార్కెట్ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి, ఎంపిపి నిర్మల శ్రీశైలం, ఉన్నారు. ఇంటింటికీ తిరుగుతూ నియోజకవర్గం అభివృద్ధి గురించి వివరించి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలాన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ సీఎం కేసిఆర్ నాయకత్వంలో రాష్ట్రం బంగారు తెలంగాణ అయ్యింది అన్నారు. ప్రజలు మరోసారి బిఆర్ఎస్

పార్టీకే పట్టం కడతారని ధీమా వ్యక్తం చేశారు. కల్వకుర్తిలో కూడా గులాబీ జెండా హ్యాట్రిక్ విజయం సాధిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ కో ఆప్షన్ మూజీబూర్ రహేమాన్, మండల పార్టీ అధ్యక్షుడు శంకర్,వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు. నర్సింహ, సర్పంచ్లు గోపాల్ నాయక్, రఘుపతి, లక్ష్మణ్ నాయక్, లలిత జ్యోతయ్య,ఎంపీటీసీ లఖ్య గ్రామ కమిటీ అధ్యక్షుడు నరోత్తం రెడ్డి,మాజీ సర్పంచ్ వెంకటయ్య, జనార్దన్ రెడ్డి, బాలకుమార్ గౌడ్, దేవుల్ల నాయక్,జగన్ రెడ్డి,నాగోజి, రమేష్నాయక్ ,రాజు వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు , కార్యకర్తలు , గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

**ఆమనగల్లు, విశాల భారతి:**ఆమనగల్లు మున్సిపాలిటీ 2వ వార్డు మూర్తుజపల్లికి చెందిన ఒగ్గు జంగమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న గ్రామ నాయకులు కాలే విక్రమ్ మృతిరాలి కుటుంబాన్ని పరామర్శించి రూ.2 వేల ఆర్థిక సహాయం, 25కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఒగ్గు శ్రీశైలం, వీరయ్య, శ్రీకాంత్,సిద్దు, మహేష్,టిల్లు,కార్తిక్,నరేష్ లు ఉన్నారు.

# మహాలక్ష్మి రూపంలో నల్ల పోచమ్మ



**నారాయణఖేడ్,విశాలభారతి:**మనూరు మండలం బోరంచ గ్రామ శ్రీ నల్ల పోచమ్మ దేవి దేవస్థానంలో శ్రీదేవి శరన్నవరాత్రి పురస్కరించుకొని గురువారం శ్రీ మహాలక్ష్మి అవతారంలో అమ్మవారు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు శ్రీకాంత్ స్వామి శ్రీ నల్ల పోచమ్మ దేవికి ప్రతకాలంలో విశేషా అభిషేక అలంకరణ, నైవేద్యం, మహా మంగళహారతి, నక్షత్ర హారతి సమర్పించారు. అనంతరం అమ్మవారికి భక్తులు దర్శించుకున్నారు.



# బిజెపి పార్టీలో చేరిక

**ఆర్మూర్, విశాల భారతి:**ఆర్మూర్ పట్టణంలోని విద్యానగర్ కాలనికి చెందిన ఓం క్లీకర యూత్ సభ్యులు గురువారం బీజేపీకి ఆకర్షితులై పార్టీలో చేరారు. వీరికి ఆర్మూర్ బీజేపీ నాయకుడు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా రాకేష్ రెడ్డి మాట్లాడుతూ యువకులు భారతీయ జనతా పార్టీకి అండగా ఉండి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరచాలని కోరారు. అతి కొద్ది రోజులలోనే రామరాజ్యం ఏర్పాటు చేయడంలో యువత కీలకం కానున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ అసెంబ్లి కన్వినర్ పాలేపూ రాజు, సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా ఆశీర్వాద యాత్రను విజయవంతం చేద్దాం..

■ మున్సిపాలిటీ అధ్యక్షులు పత్య నాయక్

**ఆమనగల్లు, విశాల భారతి:**బిఆర్ఎస్ ప్రభుత్వ సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను చూసి బిఆర్ఎస్ పార్టీకి పెద్ద ఎత్తున ఆదరణ లభిస్తుందని మున్సిపాలిటీ అధ్యక్షులు పత్య నాయక్ అన్నారు. శుక్రవారం అమనగల్లులో నిర్వహించనున్న ప్రజా ఆశీర్వాద యాత్రను విజయవంతం చేయాలనీ పట్టణ కేంద్రం శ్రీలక్ష్మి గార్డెన్స్లో ఏర్పాటు చేసిన సమావేశంలో కోరారు. కాంగ్రెస్,బీజేపీ పార్టీలను నమ్మిప్రజలుమోసపోవద్దన్నారు. తెలంగాణలో సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి మరే పార్టీ చేయలేదని దీని దృష్టిలో పెట్టుకొని ప్రజలు ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ను ఆశీర్వదించాలని కోరారు. మున్సిపాలిటీలోని ప్రజలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యల్లో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో వర్కింగ్ ప్రెసిడెంట్ చుక్క నిరంజన్ గౌడ్,సయ్యద్ ఖలీల్,తల్లోజు రామకృష్ణ,ఎంగాలి రఘు,సోనా జైరాం నాయక్,ప్యాక్స్ డైరెక్టర్ దొల్య నాయక్,వంకేశ్వరంభీమయ్య,పూసలసత్యం,సాయిలు,అల్లాజీ,సాలయ్య,విటాయిపల్లి రమేష్,ఏనుమల్ల రమేష్,వడ్డేమోని శివకుమార్, సైదులు, చలిచీమల సతీష్, జంతుక కిరణ్, అబ్బు,అప్సర్, ఆఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.



# అంబరాన్నంటిన న్యూ బ్రిలియంట్ బతుకమ్మ సంబరాలు

■ ఆకట్టుకున్న విద్యార్థుల నృత్య ప్రదర్శన

**ఆమనగల్లు, విశాల భారతి :**కడ్తాల్ మండల పరిధిలోని న్యూ బ్రిలియంట్ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాలు అంబరానంటాయి. కళాశాల విద్యార్థినిలు బతుకమ్మలతో వచ్చి వేడుకల్లో పాల్గొని ఆటాపాటలతో ధూంధాంగా సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు హాజరై విద్యార్థినులతో కలిసి బతుకమ్మ, కోలాటం ఆడారు. ఈసందర్భంగా విద్యార్థులు పాడిన బతుకమ్మ పాటలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రఘుపతి రెడ్డి, అధ్యాపకులు నరేందర్ ,ప్రభాకర్, శ్రీనివాస్ ,సాయిబాబా ,మౌనిక ,మంజుల, తదితరులు పాల్గొన్నారు



# ఎలక్షన్ కోడ్ బేఖాతరు చేస్తున్న బీఆర్ఎస్

**మణుగూరు, విశాల భారతి :**మణుగూరు మండలంలో బిఆర్ఎస్ పార్టీ అధికార దాహంతో ఎన్నికల నియమావళి ధిక్కరిస్తున్నారని మణుగూరు మండల బిజెపి టౌన్ అధ్యక్షులు లింగంపల్లి రమేష్ అన్నారు. గురువారం నాడు భారతీయ జనతా పార్టీ నాయకులు మణుగూరు ఎంఆర్ఓ ని కలసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో ఏ గల్లి లో చూసిన బిఆర్ఎస్ పార్టీ గోడపత్రికలే దర్శనమిస్తున్నాయని అధికార బిఆర్ఎస్ పార్టీ అధికార మదంతో ఏ అధికారి మమ్ములను ఏమి చేయరు అనే ధీమాతో వ్యవహరిస్తున్నారని అన్నారు. అదేవిధంగా మణుగూరు నందు ప్రతి బూతులో బిఆర్ఎస్ కార్యాలయాలు ఓపెన్ చేసి ఆ కార్యాలయాల ద్వారా వారి దందాలు నడిపిస్తున్నారని ఓటర్లను ప్రభావితం చేస్తున్నాయని ఆ కార్యాలయాలకు ఎన్నికల అధికారి నుండి అనుమతులు ఉన్నాయ అని ఎంఆర్ఓ ని వివరణ కోరారు. మణుగూరు పట్టణంలో విచ్చలవిడిగా ప్రతి గల్లీలో దర్శనమిస్తున్న గోడ పత్రికల గురించి మున్సిపాలిటీ కమిషనర్ ని ఫోన్ ద్వారా వివరణ కోరగా కమిషనర్ గోడపత్రికలను మేము తొలగిస్తున్నాము అయినా కానీ బిఆర్ఎస్ పార్టీ వారు మరల గోడపత్రికలు అంటిస్తున్నారు అని తెలియజేశారు. ఎన్నికల అధికారుల మాటలను బేఖాతరు చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ వారిపై తక్షణమే ఎన్నికల కమిషనర్ చర్య తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ ఏఆర్ఓ ని కోరారు. ఈ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గ కన్వీనర్ పున్నం బిక్షపతి, మణుగూరు పట్టణ అధ్యక్షులు లింగంపల్లి రమేష్, మణుగూరు పట్టణ ప్రధాన కార్యదర్శి బీర రమేష్, పాల్గొన్నారు.



# గడప గడపకు కాంగ్రెస్ ప్రచార కార్యక్రమం

**ఆమనగల్లు, విశాల భారతి:**తెలంగాణ ప్రజలకు 6 గ్యారెంటీలను ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ రానున్న ఎన్నికల్లో అధికారంలోకి రావడం ఖాయమని ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు యం.డి ఫరీద్ ధీమా వ్యక్తం చేశారు. గురువారం ఆమనగల్లు మండలం సింగంపల్లి గ్రామంలో గడప గడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫరీద్ మాట్లాడుతూ కల్వకుర్తి నియోజకవర్గం బిఆర్ఎస్ ప్రభుత్వంలో అభివృద్ధి కుంటుపడిందని రానున్న 50రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుకు ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడుదామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు రాంబాబు,జాజిమొగ్గలా మహేష్,యశ్వంత్,అబ్దుల్, సింగంపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు,యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు పెట్టవద్దు



**నారాయణఖేడ్, విశాల భారతి:**సోషల్ మీడియా వేదికలైన వాట్సాప్, ఫేస్బుక్, ట్విట్టర్ గ్రూపులలో పార్టీలను రెచ్చగొట్టే, అవమానపరిచే విధంగా పోస్టులు పెడితే చట్టమైన చర్యలు తప్పవని ఖేడ్ ఎస్ఐ విద్యా చరన్ రెడ్డి శుక్రవారం హెచ్చరించారు. ఎన్నికల సమయం దృష్టిలో పెట్టుకొని గ్రూప్ అడ్మిన్లు తమ గ్రూప్ లోని సభ్యులో ఎవరైనా పై విధంగా చర్యలకు పాల్పడితే అవకాశం ఉంటే అలాంటి వారిని గ్రూప్ నుంచి తొలగించాలని ఎస్ఐ సూచించారు.



# కాంగ్రెస్ నాయకుడు ముత్యాల సునీల్ కుమార్ ని పరామర్శించిన ఎమ్మెల్సీ కవిత

**బాల్కొండ, విశాల భారతి:** ఇటీవలే బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకుడు ముత్యాల సునీల్ కుమార్ కుమార్తె చిన్నారి సమన్వి మృతి చెందారు. గురువారం నిజామాబాద్ జిల్లా సావెల్ లోని సునీల్ నివాసంలో నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత,ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా సమన్వి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. చిన్నారి సమన్వి ఆత్మకు శాంతి చేకూరాలని వారు ప్రార్థించారు. సునిల్ కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# జగదీశ్‌రెడ్డికి మద్దతుగా బీఆర్ఎస్‌లోకి వలసల పర్వం

- **పార్టీలో చేరిన బీజేపీ, కాంగ్రెస్ కార్యకర్తలు**
- **గులాబీ కండువా తో స్వాగతం పలికిన మంత్రి జగదీశ్‌రెడ్డి**



**సూర్యాపేట, విశాల భారతి:** ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో సూర్యాపేట నియోజకవర్గం లో బీఆర్ఎస్‌లోకి వలసలు పెరుగుతున్నాయి. వారం రోజులుగా రోజుకు వంద మంది చొప్పున వివిధ పార్టీల నాయకులు అభివృద్ధికి ఆకర్షితులై సూర్యాపేట శాసన సభ్యులు, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్నారు. జగదీష్ రెడ్డి చేసిన అభివృద్ధి చూసి 10వ వార్డు బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి కనుకు రేణుక అధ్యక్షతన కుప్పిరెడ్డిగూడెంలో కాంగ్రెస్ బిజెపిలను వీడి బిఆర్ఎస్ 50మంది, ఆత్మకూరు మండలం బావ్ సింగ్ తండా కు చెందిన 48 మంది కాంగ్రెస్ కార్యకర్తలు పార్టీలో చేరడం జరిగింది .పార్టీ లో చేరిన వారిలో కనుకు యల్లయ్య, కనుకు దామోదర్ కనుకు వెంకటేష్ ఉటుకూరి నరేష్ రాంపంగి గోపి, కనుకు మనోజ్ కనుకు యల్లమ్మ ,చెడుపల్లి యల్లమ్మ, కనుకు అనసూర్యమ్మ కామల్ల శైలజ, పిడతల రమణ చెడుపల్లి రాజు, కనుకు రాకేష్ తదితరులు వున్నారు . వీరేందరికీ కండువా కప్పి స్వాగతం పలికిన మంత్రి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన ఉన్ మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ సహకారంతో సూర్యాపేట ను జిల్లాగా ఏర్పా టు చేయడంతోపాటు అన్నివిధాలుగా అభివృద్ధి చేశామన్నారు. పదేండ్ల కిందట సూర్యాపేట కు ఇప్పటి పరిస్థితులను ప్రజలు బేరీజు వేసుకోవాలని కోరారు. పట్టణాన్ని, గ్రామాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేశామన్నారు. చేసిన అభివృద్ధిని చూసి రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ కు ప్రజలు అండగా నిలవాలని కోరారు.



# హామీలు పక్కాగా నెరవేర్చే పార్టీ కాంగ్రెస్సే

**కొండాపురంలో కాంగ్రెస్‌నేతల ఇంటింటి ప్రచారం**

**తొర్రూరు, విశాల భారతి:** 'కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందంటే కచ్చితంగా నెరవేరుస్తుంది. గతంలోనైనా.. భవిష్యత్‌లోనైనా ఇచ్చిన హామీని నిలబెట్టుకునే సత్తా ఒక కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఉంది'. అని కొండాపురం కాంగ్రెస్ నాయకులు స్పష్టం చేశారు. కాంగ్రెస్‌పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డి ఆదేశాల మేరకు గురువారం కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఉన్న 6 గ్యారెంటీ లను కొండాపురం గ్రామంలో ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్‌అధికారంలోకి వచ్చిన వెంటనే నెరవేరుస్తామని ముందుగానే గ్యారంటీ కార్డులను ప్రతి పేద కుటుంబానికి పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్రబెల్లి నరేందర్ రావు, మహమ్మద్ ఖదీర్, ఎనగందుల భరత్, రామగిరి వెంకటాచారి, రాధారపు రాజు, ఎనగందుల యోగేష్, అనబత్తుల నరేష్, మేడి రాము, గాదె యాకయ్య, గాదె కుమారస్వామి, ఎనగందుల వినయ్, ఎర్రబెల్లి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



# ఆలేరులో గులాబీ జెండా ఎగరాలి

- **డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి**
- **కారెక్కిన వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు**

**ఆలేరు, విశాల భారతి:** ఆలేరు నియోజకవర్గం లో మరోసారి గులాబీ జెండా ఎగరాలని ఉమ్మడి నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చైర్మన్ తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంక్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. ఆలేరు మండలం శారాజిపేట గ్రామం నుంచి వివిధ పార్టీలకు చెందిన నాయకులు 100 మంది బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి డిసిసిబి చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గం మొత్తం గులాబీమయంగా మారిందని కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు చేరికలు ఒక వరదలాగా వస్తున్నాయని తెలియజేశారు. గులాబీ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, అభివృద్ధిని గూర్చి ప్రజలకి వివరించాలని మరోసారి ఆలేరు నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగారేలా అందరూ కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బండ పద్మ పర్వతాలు, మండల ఉపసర్పంచ్ కంతి మహేందర్, గ్రామ శాఖ అద్యక్షులు బండ మహేందర్,మండల నాయకులు సెక్రటరి జనరల్ రచ్చ రాంనర్సయ్య, మొరిగాడి అశోక్ గౌడ్, వార్డు సభ్యులు దూడల శ్రీదర్ గౌడ్, మండల షోషల్ మీడియా కన్వీనర్ మొరిగాడి శ్రీనివాస్ గౌడ్, నియోజక వర్గ యువజన విభాగం ఉపాధ్యక్షులు కేమిడి సిద్దేశ్వర్, యూత్ అద్యక్షులు చిలుకు ప్రశాంత్,సీనియర్ నాయకులు దయ్యాలు సమ్మన్న,దూడల ఎల్లయ్య, సందేపల్లి రామ్ నర్సయ్య, దూడల శ్రీను, నీరటి రామ్ నర్సయ్య, కార్యకర్తలు, పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





# భారీగా పట్టుబడ్డ బంగారం

- **70 కేజీ ల బంగారం, 378 కేజి ల వెండి స్వాధీనం**
- **వాటి విలువ రూ.31 కోట్లు**



**చిట్యాల,విశాలభారతి:** ఎన్నికల నిబంధనల్లో బాగంగా చిట్యాల పట్టణంలో ని జాతీయ రహదారి 65 రైల్వే స్టేషన్ రోడ్డు వద్ద నార్కట్పల్లి సిఐ మహేష్ ఆధ్వర్యంలో ఎస్ ఐ లు రవి, నవీన్ లు సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ చేస్తుండగా బివిసి లాజిస్టిక్స్ కంపెనీకి చెందిన AP39 TG8761 మరియు TS08 UG8122 నెంబర్ గల వాహనాలను ఆపి తనిఖీ చేయగా ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా తీసుకెళ్తున్న 40 కేజి ల బంగారం, అలాగే 190 కిలోల వెండి ఆభరణాలని తరలిస్తున్నట్టు గుర్తించడం జరిగింది. డ్రైవర్ లు ఈశ్వర్, అక్షిత్ లని అదుపులోకి తీసుకొని విచారించగా సరియైన సమాధానం లేకపోవడంతో ఎఫ్ ఎస్టీ ఇంఛార్జి కాళిదాస్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ల సమక్షంలో పంచనామ నిర్వహించి స్వాధీనం చేసుకోవడం జరిగింది. బంగారం వెండి విలువ సుమారు 26 కోట్లు ఉంటుందని అంచనా వేయడం జరిగింది.



# ఆడబిడ్డ నై వస్తున్న ఆశీర్వదించండి

- **అపోహలు వద్దు టికెట్ నాదే.. గెలుపు నాదే..**
- **తుది శ్వాస వరకు ప్రజా సేవకే అంకితమవుతా..**
- **కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి**

**తొర్రూరు, విశాల భారతి:** పాలకుర్తి నియోజకవర్గ ప్రజలకు సేవ చేసేందుకు ఆడబిడ్డగా మీ ముందు వస్తున్న ఆశీర్వదించాలని,పాలకుర్తి తో సంబంధంలేని ఎర్రబెల్లిని పర్వతగిరికి పంపించాలని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి పిలుపునిచ్చారు. తొర్రూరు మండలంలోని మాటేడు, చెర్లపాలెం గ్రామాల్లో గడపగడపకు కాంగ్రెస్ ఇంటింటికి జాన్సమ్మ కార్యక్రమం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు సుంచు సంతోష్ అధ్యక్షతన నిర్వహించారు. ఆయా గ్రామాల్లో స్థానికులు, కాంగ్రెస్ శ్రేణులు, మహిళలు బతుకమ్మలు, కోలాటాలు, డప్పు చప్పులతో స్వాగతం పలికారు. ఇంటింటికి వెళ్లి పలువురిని పలకరించి తమకు, కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలని కోరారు. అనంతరం ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ నేను అమెరికాలో ఉన్నప్పటికీ ఇక్కడే పుట్టాను.. ఇక్కడ పెరిగాను.. నా గతమంతా ఇక్కడే.. భవిష్యత్తు అంతా ఇక్కడే... తన శేష జీవితం ప్రజాసేవకే అంకితమని తెలిపారు.మీ ఆడబిడ్డగా మీ ముందుకు వచ్చా ఆశీర్వదించండి.. ఆదరించి గెలిపిస్తే ఐదేళ్లు మీకు అండగా ఉంటానని స్పష్టం చేశారు.నేను దాచుకోవడానికి దోచుకోవడానికి రాలేదని ప్రజాసేవ చేసేందుకు వచ్చానని తెలిపారు. రాజకీయంలోకి రాకముందే 35 ఏళ్ల క్రితం నుండే అమెరికాలో సంపాదించిన సంపాదనతో ఇక్కడ ప్రజలకు ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టానని చేసిన సేవలను ప్రజలకు గుర్తు చేశారు. అపోహలు వీడాలని, అనుమానాలు వద్దని పాలకుర్తి టికెట్ నాదేనని మన అందరి లక్ష్యం కాంగ్రెస్ గెలుపుపేనని పేర్కొన్నారు. పాలకుర్తి నియోజకవర్గ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, దయాకర్ రావుకు చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఎర్రబెల్లికి వాలంటరీ రిటైర్మెంట్ ఇవ్వడం ఖాయమని తెలిపారు. ఒకే వ్యక్తికి మూడు సార్లు అవకాశం ఇస్తే అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ ఆస్తులు కూడగట్టుకుంటున్నాడని చెప్పారు. కాంగ్రెస్ హయాంలో జరిగిన అభివృద్ధి పనులు నేటికీ పాలకుర్తి నియోజకవర్గం లో కనిపిస్తున్నాయని, కాంగ్రెస్ కు అవకాశం ఇస్తే అభివృద్ధి వేగంగా జరుగుతుందని హామీనిచ్చారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేస్తామని కాంగ్రెస్ చెప్పిందని..ఆ మాట నిలబెట్టుకుందన్నారు. ఇప్పుడు తెలంగాణకు ఇచ్చే గ్యారంటీలన్నింటినీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తొలిరోజు నుంచే అమలు అవుతాయన్నారు.వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధిద్దామని పిలుపునిచ్చారు. తెలంగాణలో చరిత్ర సృష్టించేందుకు కాంగ్రెస్ సిద్ధమైందని, సబ్బండ వర్గాల సంక్షేమ కోసం ఖమ్మం సభలో డిక్లరేషన్లు చేసిందని గుర్తుచేశా రు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ స్కీములతో పార్టీపై ప్రజల్లో ఎంతో భరోసా ఏర్పడిందన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు, ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఒక సైనికుని లాగా పనిచేయలని కోరారు. అధికార పార్టీ భయభ్రాంతులకు గురి చేసిన బయపడవొద్దని, మీకు అండగా నేను ఉన్నానని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత పార్టీలకు అతీతంగా, అర్హులైన వారందరికీ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు అందిస్తామన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బూత్ స్థాయి నుండే కష్టపడి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలన్నారు. ఎమ్మెల్యే గెలిచిన తర్వాత ఎమ్మెల్యేగా వచ్చే జీతాన్ని సైతం పాలకుర్తి నియోజకవర్గం ప్రజల అభివృద్ధి కోసమే ఉపయోగిస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ టీపీసీసీ సభ్యుడు ముత్తినేని సోమేశ్వరరావు, పిఎసిఎస్ మాజీ చైర్మన్ నరేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు వెంగల్ రావు, కందాడి అచ్చిరెడ్డి, మండల అధ్యక్షుడు సంతోష్,వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, మహిళ మండల అధ్యక్షురాలు స్రవంతి, అమ్మపురం ఎంపిటీసీ ముద్దం విక్రం రెడ్డి,మాజీ మండల అధ్యక్షుడు మల్లేష్ గౌడ్,గ్రామ పార్టీ అధ్యక్షులు నల్ల మాస మహేష్, ఏ. నాగిరెడ్డి, నాయకులు జీనుగా రవీందర్ రెడ్డి, మహబూబ్ రెడ్డి,ఎద్దు మహేష్,పులుగుజ్జ రామచంద్రు,ధర్మారపు శీను, రమేష్ యాకయ్య రాజేందర్ నరసింహారెడ్డి,మహేందర్,చిట్టిమల్ల వెంకన్న, ఇస్తారి, బొల్లం రాములు, నవీన్,మధు రాంబాబు,లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.



# రెడ్లపై బహుజనుడు పోటీ

**ప్రజలు ఆశీర్వదించాలి.. వట్టె జానయ్య యాదవ్**

**సూర్యాపేట, విశాలభారతి:** రెడ్ల పై సూర్యాపేటలో బహుజనుడు పోటీ చేయడం ప్రజలు గర్వించదగ్గ విషయమని సూర్యాపేట బిఎస్పి అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్ అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బీఎస్పీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. బహుజన బిడ్డను గెలిపించడానికి ప్రతి ఒక్కరు రాత్రింబవళ్లు కష్టపడాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజలందరూ దీవించాలని కోరారు. అగ్రవర్ణాలు బహుజను లను అనగదొక్కడానికి సూర్యాపేటలో ప్రయత్నం చేస్తున్నారని ,ప్రజలందరూ గమనించాలని వేడుకున్నారు. ప్రజా బలం ముందు ధన బలం పనిచేయదన్నారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# రాజ్య స్థాపనకు బహుజన బిడ్డలు అంతా ఏకం కావాలి

**బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్**

**సూర్యాపేట, విశాలభారతి:** బహుజన రాజ్య స్థాపనకు బహుజన బిడ్డలు అంతా ఏకం కావాలని సూర్యాపేట నియోజకవర్గం నుండి బహుజన రాజ్యాధికారానికి కృషి చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ సూర్యాపేట ఎమ్మెల్యే అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్ పిలుపు నిచ్చారు. గురువారం ఎల్గూరి మల్సూర్ గౌడ్ ఆధ్వర్యంలో 30 వ వార్డు హైటెక్ కాలనీ నుండి దాదాపు 100 మంది జానయ్య యాదవ్ సమక్షంలో బహుజన్ సమాజ్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా జానయ్య యాదవ్ మాట్లాడుతూ బి ఆర్ ఎస్ పార్టీ చేస్తున్న అరాచకాలను తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని.. గడీల పాలనను అంతం చేయడానికి సూర్యాపేట నియోజకవర్గం ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంగలి సత్తయ్య, ముక్కిడి వెంకన్న, బినోయా , నయోమి,సైదులు బోయపల్లి ముత్తయ్య. పిడమర్తి నాగమణి తదితరులు పాల్గొన్నారు.



# మత సామరస్యానికి ప్రతీక భానుపురి సర్వమతాల సమాహారం సూర్యాపేట

**విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి**

**సూర్యాపేట, విశాలభారతి :** సర్వమతాల సమాహారం సూర్యాపేట అని, ఒకరి సంస్కృతిని మరొకరు గౌరవించుకుంటున్న ఇక్కడి ప్రజల ఉన్న మధ్య ప్రేమా అభిమానాలు మత సామరస్యానికి ప్రతీక అని సూర్యాపేట ఎమ్మెల్యే , రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు. సూర్యాపేటలోని 5వ వార్డు శాంతినగర్ లో లో కనకదుర్గ అమ్మవారి మండపం వద్ద ప్రత్యేక పూజలు చేసిన మంత్రి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రజలతో కలిసి సహపంక్తి బోజనం చేశారు.అనంతరం మాట్లాడుతూ అన్ని ధానాలలో కెల్లా మహా దానం అన్నదానం అన్నారు.ప్రతి మనిషిని సమానంగా గౌరవించాలన్నదే అన్ని మతాల విధానమని, అదే సమున్నత మానవత్వమని, ఆ మానవీయతను ప్రపంచానికి చాటాలని చెప్పారు. మన మత గౌరవాన్ని నిలుపుకోవాలంటే పరమత సహనాన్ని పాటించాలని సూచించారు. దైవభక్తి సమాజంలో ప్రశాంతతను చాటుతుందని, అందుకే రాజకీయాలకతీతంగా ప్రజల్లో భక్తి భావాన్ని ప్రచారం చేయాల్సిన బాధ్యత అందరిపైన ఉందన్నారు. మతసామరస్యంలోనే కాదు, అభివృద్ధిలో కూడా సూర్యాపేట ముందుందన్నారు.యువత ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాలుపంచుకోవడం సంతోషం అన్నారు . ఆధ్యాత్మిక భావంతో మానసిక శక్తి సిద్ధించడంతో పాటు సేవా దృక్పథం అలవడుతుందన్నారు. ఇటువంటి కార్యక్రమాలతో ప్రజల మధ్య స్నేహపూర్వక వాతావరణం నెలకొంటుందన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో కలకాలం వర్ధిల్లాలని ఆకాంక్షించారు. యువత సామాజిక అవగాహన కలిగి ఉండాలని, యువత తలుచుకుంటే సాధించలేనిది ఏదీ లేదన్నారు. త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో యువత సరైన నాయకుడికి మద్దతు తెలిపి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. యువత ముందడుగు వేస్తే విజయమే తప్ప అపజయము అనే మాట ఉండబోదని వెల్లడించారు. కార్యక్రమం లో స్థానిక కౌన్సిలర్ షేక్ బాషా మియా, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గోపగాని, జిల్లా గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, సునీల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




# రిజర్వాయర్ నిర్వాసితులకు న్యాయం చేయాలి

**చండూర్ ఆర్డీవో గారికి వినతిపత్రం సిపిఐ**

**చండూర్, విశాల భారతి :** మర్రిగూడ మండలం చెర్లగూడ రిజర్వాయర్ లో భూములు కోల్పోతున్న కుదాబాక్ష్ పల్లి గ్రామ రెవిన్యూ కి సంబంధించిన యాబై ఎనిమిది ఎకరాల రైతులు తమకు ప్రభుత్వం న్యాయం చేయాలని చండూర్ ఆర్డీవో గారికి వినతిపత్రం సీపీఐ మండల నాయకులతో కలిసి అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి ఈదుల భిక్షం రెడ్డి మాట్లాడుతూ శివన్నగూడ రిజర్వాయర్ లో భాగంగా కట్ట నిర్మాణం కోసం ఖుదాభాక్ష్ పల్లి గ్రామ పరిధిలో గతంలో రెండు వందల యాబై మీటర్లు లో కట్ట నిర్మాణం చేయాలని.ప్రభుత్వం గుర్తించి నప్పుడు కుదాభాక్ష్ పల్లి గ్రామ రైతుల యాబై ఎనిమిది ఎకరాల భూమి ముంపులో పోలేదు కానీ ఆ విస్తీర్ణాన్ని ఆరువందల యాబై మీటర్లు పొడిగించడంతో ఖుదాభాక్ష్ పల్లి రైతులు యాబై ఎనిమిది ఎకరాల భూమిని కోల్పోతున్నారు.కావున ప్రభుత్వం ప్రాజెక్టు నిర్మాణం ప్రారంభించే సమయంలో రెండు వందల యాబై మీటర్ల విస్తీర్ణంలో ఎక్కడైతే కట్ట నిర్మాణం చేయాలని.గుర్తించారో అదే స్థలంలో నిర్మాణం చేపట్టాలని అన్నారు.ఆరువందల యాబై మీటర్ల వద్ద చేయడంతో అక్కడ ఉన్న ఎస్సీ ,ఎస్టీ,బీసీ.రైతులు తమకున్న పూర్తి జీవనాధారమైన భూములు కోల్పోయి రోజు వారి అడ్డ కూలీలుగా మారే ప్రమాదం ఉందని.సిపిఐ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు కావున ప్రభుత్వం తక్షణమే న్యాయం చేయాలనీ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మర్రిగూడ మండల సీపీఐ సహాయ కార్యదర్శి బూడిద సురేష్ , ఎరుకలి నిరంజన్, ఎ ఐ స్ ఫ్ మండల కార్యదర్శి ఇష్కిల్ల మహేందర్, ఖుదాభాక్ష్ పల్లిగ్రామ రైతులు ఐతగోని లక్ష్మయ్య, మదగోని సైదులు, రమవత్ గణేష్ బ్రహ్మాచారి , భిక్షమయ్య, యాదగిరి,శ్రీశైలం పాల్గొన్నారు.



## 'గుడ్ మార్నింగ్' ప్రారంభించిన చందా సంతోష్

**పినపాక, విశాల భారతి :**కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యక్రమంలో భాగంగా గురువారం నాడు దుగినేపల్లి గ్రామ పంచాయతీ ఎస్టి కాలనీ లో ఉదయం ఆరు గంటలకి గుడ్ మార్నింగ్ కార్యక్రమాన్ని టిపిసిసి మెంబర్ నియోజకవర్గ కన్వీనర్ డా. చందా సంతోష్ కుమార్ ప్రాభించారు. గ్రామ అధ్యక్షులు పోకల కేశవులు, డిసిసి సభ్యులు బోడ రమేష్ ఆధ్వర్యంలో దూగినేపల్లి గ్రామంలో గడప గడపకు తిరుగుతూ ప్రజా సమస్యలు తెలుసుకుంటూ ప్రచారంలో ముందుకు కొనసాగుతున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పినపాక నియోజకవర్గంలో హస్తం జోరు పెరుగుతోందనీ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6గ్యారంటీలను అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తామని చెప్పారు. ప్రజా సంక్షేమం రాష్ట్రం అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అని ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు బషీరుద్దీన్, పినపాక మండల మైనార్టీ అధ్యక్షులు ఎస్.కె మదర్ సాహెబ్, భద్రాద్రి జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు బోడ రమేష్, పినపాక మండల జనరల్ సెక్రటరీ జక్కా వెంకటేశ్వర్లు, పూనెం మోహన్ రావు, ఆరిక కృష్ణ, డబ్బులు రాంబాబు, పంతకాని వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మహా చండీ దేవి అలంకరణలో అమ్మవారు

- **క్రాంతి యూత్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం**



**పాలకుర్తి, విశాల భారతి:** పాలకుర్తి పట్టణ కేంద్రంలో శాంతినగర్ క్రాంతి యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 5వ రోజు అయినటువంటి గురువారం రోజున అమ్మవారు శ్రీ మహాచండీ దేవి అలంకరణలో దర్శనమిచ్చారు అదేవిధంగా అమ్మవారికి అతి ప్రీతికరమైనటువంటి చండీ హోమం నిర్వహించడం జరిగింది అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్రాంతి సభ్యులు పాల్గొన్నారు.



## బీఫామ్ అందుకున్న 'కడియం'

**జఫర్ గడ్, విశాల భారతి :** భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు గులాబీ దళపతి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా గురువారం స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరికి బీఫామ్ అందించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ కడియం శ్రీహరికి బీఫామ్ ఇవ్వడంతో నియోజకవర్గంలోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు పటాకులు కాల్చి సంబరాలు చేసుకున్నారు..కొన్ని వర్గాల వారి అనుమానాలు పటాపంచాలు అయ్యాయి. ఈ సందర్భంగా కడియం శ్రీహరి సీఎం కేసీఆర్ కు కృతజ్ఞతలు తెలిపారు.



## సిద్దేశ్వర రెడ్డి సంఘం కమిటీ ఎన్నిక

- **అధ్యక్షుడిగా ఇమ్మడి మధుసూదన్ రెడ్డి**

**జనగామ, విశాల భారతి :** జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని కేశిరెడ్డిపల్లిలో సిద్దేశ్వర రెడ్డి సంఘం నూతన కమిటీని గురువారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఇమ్మడి మధుసూదన్ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా రిక్కల ఆగంరెడ్డి, కార్యదర్శిగా నర్ర దామోదర్ రెడ్డిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...రెడ్డి సంఘం బలోపేతానికి తమ వంతుగా కృషి చేస్తామని, వారికి ప్రతి సభ్యుడు సహకరించాలని కోరారు. తమ ఎన్నికకు సహకరించిన సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యవర్గ సభ్యులుగా ఎడబోయిన రవీందర్ రెడ్డి, మల్లవరం చంద్రారెడ్డి, చల్ల అనిల్ రెడ్డి, ఇమ్మడి యాకంరెడ్డి, బద్దిపడగ గోపాల్ రెడ్డి, బందేల రాజిరెడ్డి, చింతల సిద్దారెడ్డి, పుర్మ రమేష్ రెడ్డి, ఇమ్మడి సిద్దారెడ్డి, ఎడబోయిన అజయ్ రెడ్డిలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నర్ర భాస్కర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, అనిల్ రెడ్డి, లింగారెడ్డి, యాకంరెడ్డి, ఇమ్మడి భూపాల్ రెడ్డి, సాయి రెడ్డి, చంద్రారెడ్డి, అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భగవంత్ రెడ్డి మరణం కాంగ్రెస్ పార్టీ కి తీరని లోటు



**నూతనకల్, విశాల భారతి:** నూతనకల్ మండల కేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సామ భగవంత్ రెడ్డి భౌతిక గాయనికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించిన మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు మహేశ్వరం చంద్రకళ వెంకన్న. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామ భగవంత్ రెడ్డి మరణం కాంగ్రెస్ పార్టీ కి తీరని లోటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో యాస ముత్తిరెడ్డి, పుల్లారెడ్డి, కట్ట మల్లారెడ్డి, జటంగి గణేష్ యాదవ్, మొగుళ్ళ వెంకన్న, ఇమ్మిరెడ్డి దయాకర్ రెడ్డి, మరికంటి రమేష్, ఉప్పుల శ్రీనివాస్, బత్తిని వెంకటేష్, మరగాని వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# పౌరుడి చేతిలో బ్రహ్మాస్త్రం 'సీ -విజిల్'

- **ఎన్నికల్లో కోడ్ ఉల్లంఘనపై ఫిర్యాదుకు అవకాశం**
- **ఫ్లయింగ్ స్కాడ్‌తో అనుసంధానం**
- **100 నిమిషాల వ్యవధిలోనే దర్యాప్తు**
- **జిల్లా ఎన్నికల అధికారి ఎస్. వెంకట్రావ్**



సూర్యాపేట, విశాల భారతి :సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో కోడ్ ఉల్లంఘనలపై పౌరుని చేతిలో సి. విజిల్ యాప్ ఒక బ్రహ్మాస్త్రంగా పనిచేస్తుందని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్. వెంకట్రావ్ అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సి.విజిల్ యాప్ కు సంబంధించిన ఫ్లెక్సీని జిల్లా యస్.పి రాహుల్ హెగ్డే తో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల్లో జరిగే అక్రమాలు, ఉల్లంఘనలపై ఫిర్యాదు చేసేందుకు ఎన్నికల సంఘం రూపొందించిన సీవిజిల్ యాప్ పౌరుల చేతిలో బ్రహ్మాస్త్రంగా మారిందని అన్నారు. ప్రస్తుతం ఈ యాప్‌ను ఆధునీకరించడంతోపాటు ఫ్లయింగ్ స్కాడ్‌స్‌తో అనుసంధానం చేశారని అన్నారు. అక్రమాలకు సంబంధించిన ఫొటోలను యాప్‌లో అప్‌లోడ్ చేస్తే 100 నిమిషాల వ్యవధిలోనే దర్యాప్తు చేసి ఫిర్యాదుదారుడికి తెలియచేయడం జరుగుతుందని తెలిపారు . ఈ సమాచారం జిల్లా ఎన్నికల అధికారితోపాటు నియోజకవర్గ పరిధిలోని ఫ్లయింగ్ స్కాడ్‌కు సత్వరమే చేరుతుందని తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఎన్నికల్లో పార్టీల అభ్యర్థులు, నాయకుల అక్రమాలు, కోడ్ ఉల్లంఘనలపై సామాన్య పౌరులు సైతం నేరుగా ఫిర్యాదు చేసేందుకు కేంద్ర ఎన్నికల సంఘం సీవిజిల్ యాప్‌ను అందుబాటులోకి తెచ్చిందని, ప్రస్తుతం ఈ యాప్‌ను ఆధునీకరించి ఫ్లయింగ్ స్కాడ్‌తో అనుసంధానం చేయడం జరిగిందని ఎవరైనా కోడ్ ఉల్లంఘించినా, రాజకీయ పార్టీల అభ్యర్థులు, నాయకులు ఓటర్లకు డబ్బులు, మద్యం, బహుమతులు పంచినా ఆ వివరాలతో నేరుగా ఈ యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చునని తెలిపారు. అలాగే ఎన్నికల ప్రచార సమయంలో అనుమతులు లేకుండా లౌడ్ స్పీకర్లు వాడినా, ర్యాలీలు తీసినా, నిబంధనలు ఉల్లంఘించినా, కుల, మతాలను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసినా ఫిర్యాదు చేసే వెసులుబాటు ఈ యాప్ ద్వారా కల్పించారని తెలిపారు. కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కేంద్రంలో ఇప్పటి వరకు 60 ఫిర్యాదులు అందాయని తెలిపారు. అనంతరం యస్.పి. రాహుల్ హెగ్డే మాట్లాడుతూ స్మార్ట్ ఫోన్ ఉన్న వారు ఈ యాప్‌ను గూగుల్, యాపిల్ ప్లే స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని ప్లే స్టోర్‌కు వెళ్లి సీవిజిల్ యాప్ అని టైప్ చేయగా.. 8.41 ఎంబీ ఉన్న యాప్ డౌన్‌లోడ్ అవుతుందని అన్నారు. యాప్‌ను ఓపెన్ చేసి భాషను ఎంచుకోవడం తదుపరి అక్కడ సూచించే వివిధ నిబంధనలను అంగీకరిస్తున్నట్లుగా టిక్ చేయాలని అనంతరం సీవిజిల్ ఎన్నికల కమిషన్ ఆఫ్ ఇండియా అనే యాప్ సెల్‌ఫోన్ స్క్రీన్‌పై కనబడుతుందని వివరించారు. అనంతరం సెల్‌ఫోన్ నెంబర్ ఎంటర్ చేస్తే ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా నుంచి ఎస్‌ఎంఎస్ ద్వారా నాలుగు నంబర్ల ఓటీపీ వస్తుందని తెలిపారు. దాన్ని ఎంటర్ చేసిన తరువాత వినియోగదారుడికి సంబంధించిన పూర్తి వివరాలు వినియోగదారుడి అడ్రస్, పిన్‌కోడ్, నియోజకవర్గం, జిల్లా, రాష్ట్రం వంటి పూర్తి వివరాలు పొందుపరుచాలని అన్నారు. అనంతరం యాప్ ఓపెన్ అయి ఫొటో, వీడియో, ఆడియో లోగోలు కనిపిస్తాయని, వినియోగదారుడు తన ప్రాంతంలో జరిగిన కోడ్ ఉల్లంఘనలపై ఫొటో లేదా వీడియో, ఆడియో రూపంలో లోగోను బట్టి ఎంచుకుని అప్‌లోడ్ చేయాల్సి ఉంటుందని అన్నారు. ఆ ఫిర్యాదు నేరుగా ఎన్నికల సంఘానికి చేరుతుందని వారు పరిశీలించిన అనంతరం సంబంధిత అధికారులకు ఫిర్యాదు అందుతుందని తెలిపారు. ఈ యాప్‌లో ఎన్నికల సమయంలో చుట్టుపక్కల జరుగుతున్న కోడ్ ఉల్లంఘనలు పొందుపరుచవచ్చునని , ఈ యాప్ ద్వారా ఫిర్యాదు అందిన 10 నిమిషాల వ్యవధిలోనే ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు ఘటనా స్థలానికి చేరుకొని 100 నిమిషాల వ్యవధిలో చర్యలు తీసుకుంటారని యస్.పి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వీర బ్రహ్మచారి, డి.యస్.పి. నాగభూషణం, మున్సిపల్ కమిషనర్ రామనుజుల రెడ్డి,డి ఇఒ ఆశోక్ ,తహసీల్దార్ శ్యాం సుందర్ రెడ్డి ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఊట్కూర్ లో అన్నదానం

**శాలిగౌరరారం, విశాలభారతి:** దేవీ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని శాలిగౌరరారం మండలం ఊట్కూర్ గ్రామంలోని శివాంజనేయ దేవాలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రిటైర్ ఏ ఎస్ ఐ వేముల రాములు ,ధర్మపత్నీ సుజాతల సహకారంతో అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ జగన్మాత దుర్గా దేవి ఆశీసుల తో అందరూ సుభిక్షంగా ఉండాలనే సంకల్పంతో గత 13 సంవత్సరాలు గా దేవి నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తున్నామని అన్నారు.అన్నదాన కార్యక్రమం ముందుగా ఆలయ పురోహితులు పులి రామకృష్ణ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రంగు ముత్యంరాజు ,కప్పల పార్థసారథి ,శ్రీదర నర్సయ్య ,గుండ్ల శ్రీనివాస్ ,కె బ్రహ్మాచారి , పల్స శ్రీనివాస్ రంగు వీరయ్య ,రంగు బిక్షం ,కప్పల చంద్రశేఖర్ , కుర్ర గణేష్ రంగు పూర్ణయ్య ,కప్పల శ్రీధర్ , చరణ్ ,బి బలరాజ్ ,బుషిగంపల శ్రీనివాస్ , కప్పల సురేష్ ,తదితరులు పాల్గొన్నారు.



## త్రిపుర నూతన గవర్నమెంట్ కలిసిన బిజెపి నాయకులు.

- **అభినందనలు తెలిపిన బిజెపి స్టేట్ కౌన్సిల్ నెంబర్ సూర్యనారాయణ శర్మ..**

**ముషీరాబాద్,విశాల భారతి:** బిజెపి సీనియర్ నాయకులు పార్టీ మాజీ అధ్యక్షులు నల్లు ఇంద్రసేనారెడ్డిని త్రిపుర గవర్నర్ గా నియమించారు .ఈ సందర్భంగా బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ గానుగపాటి సూర్యనారాయణ శర్మ నేతృతంలో గురువారం హైదరాబాదులోని బిజెపి స్టేట్ కార్యాలయంలో బిజెపి నాయకులతో కలిసి వెళ్లి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం సూర్యనారాయణ శర్మ మాట్లాడుతూ బీజేపీలో అంచలంచెలుగా ఎదుగుతూ ముఖ్యుడిగా నిలిచారని తెలిపారు. ఏబీవీపీ నుంచి విద్యార్థి రాజకీయాల్లో అడుగుపెట్టిన ఆయన ఎమ్మెల్యేగా బిజెపి శాసనసభ పక్ష నేతగా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా సేవలు అందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు బాబు సుబ్రహ్మణ్యం, గౌరీ శంకర్, సాయి యాదవ్,శేష సాయి, వంశీ, రామ్ రెడ్డి తదితరులు ఉన్నారు.



## కేసీఆర్ పాలన తెలంగాణ రాష్ట్రానికి శ్రీరామరక్ష

- **కోదాడలో మరోసారి గులాబీ జెండా ఎగరడం ఖాయం**
- **కోదాడ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్**

**నడిగూడెం, విశాల భారతి :**సీఎం కేసీఆర్ పాలన తెలంగాణ రాష్ట్రానికి శ్రీరామరక్ష అని కోదాడ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. గురువారం మండలం కేంద్రంలో గల ఫంక్షన్ హాల్ నందు మండలంలోని అన్ని గ్రామాలకు సంబంధించిన బూత్ కమిటీ,ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ బిఆర్ఎస్ గెలుపు కోసం గ్రామ స్థాయి నుంచి ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాలి ఆయన పిలుపునిచ్చారు .కోదాడ గడ్డపై మరోసారి గులాబీ జెండా ఎగరడం ఖాయం అన్నారు. నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందన్నారు. సీఎం కేసీఆర్ నిరుపేదలకు కావాల్సిన అనేక సంక్షేమ పథకాల రూపంలో అందజేస్తున్నారని రైతు సంక్షేమమే సీఎం కేసీఆర్ ధ్యేయం అన్నారు. రైతులు పండించిన ప్రతి గింజను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు..గతంలో 200 ఉన్న పెన్షన్ ను స్వరాష్ట్రంలో 2016 చేసిన ఘనత ముఖ్యమంత్రి కే దక్కుతుందని గత పాలకులకు ఇలాంటి పథకాలు అమలు చేయాలనే సోయి కూడా లేదు అన్నారు.పేదల సంక్షేమం కొనసాగాలంటే మళ్ళీ కెసిఆర్ రావాలి అని ఆయన చెప్పారు.ప్రజల మనసులో కేసీఆర్ ఉన్నారని అన్నారు. అభివృద్ధి చేసాం ఆశీర్వదించండి అని ప్రజలందరికీ వివరించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పేదల సంక్షేమ కోసం పని చేస్తున్న ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శి ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, అన్ని గ్రామాల గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు బూతు లెవల్ నాయకులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**నడిగూడెం, విశాల భారతి:** మండలంలోని సిరిపురం, నారాయణపురం గ్రామాలలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం ఐకెపి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఐకెపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా సాంస్కృతిక సంఘ ప్రచార కార్యదర్శిగా అలీ



**బెల్లంపల్లి, విశాల భారతి:**మంచిర్యాల జిల్లా నృత్య సాంస్కృతిక సమైక్య సంఘం జిల్లా ప్రచార కార్యదర్శిగా బెల్లంపల్లి పట్టణానికి చెందిన సీనియర్ డ్యాన్స్ మాస్టర్ ఎం.డి అలీని నియమించడం జరిగింది అని సంస్థ అధ్యక్షులు జూపాక గోపి తెలిపారు. అలీ మాట్లాడుతూ తనకు ఈ పదవి ఇచ్చిన సంస్థ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, జిల్లా వ్యాప్తంగా సాంస్కృతిక సంఘం బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు.



## హంస ఫౌండేషన్' ఆధ్వర్యంలో కుట్టుమిషన్ల అందజేత

**రామన్నపేట, విశాల భారతి :** రామన్నపేట పట్టణ కేంద్రంలోని 'హంస ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ' లో శిక్షణ పొందిన సూరారం గ్రామానికి చెందిన కందుల లక్ష్మి మరియు పల్లివాడ గ్రామానికి చెందిన దండిగ శోభ లకు తెలంగాణ ఉద్యమ ఫోరం రాష్ట్ర మైనార్టీ సెల్ కన్వీనర్, హంస ఫౌండేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.కె చాంద్ శిక్షణ పొందిన మహిళలకు తన వంతు సాయంగా ఉచితంగా కుట్టు మిషన్లు అందజేశారు. బీద మహిళలకు ఆర్థిక సహాయం చేయుటకు దాతలు ముందుకు రావాలని ఈ సందర్భంగా కోరారు. ఆర్థికంగా ఎదగాలని పనితనం మెరుగుపరచాలని మిగతా వారికి ఆదర్శంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కందుల నరసింహ ,దండిగ నరసింహ ,మణి, హేమంత్ ,రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## డిసెంబర్ 8న ఆపరేషన్ వాలెంటైన్


మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ తెలుగుహిందీ ద్విభాషా చిత్రం 'ఆపరేషన్ వాలెంటైన్' తో హిందీలో అరంగేట్రం చేస్తున్నారు. యదార్ధ సంఘటన స్ఫూర్తితో రూపొందుతున్న ఈ చిత్రంలో వరుణ్ తేజ్ ఇండియన్ ఎయిర్ ఫోర్స్ పైలట్‌గా కనిపించనున్నారు. ఈ చిత్రం షూటింగ్ పూర్తయింది. " ఆపరేషన్ వాలెంటైన్ షూటింగ్ పూర్తి " అని రాసి ఉన్న పోస్టర్ ని మేకర్స్ విడుదల చేశారు. పోస్టర్ లో టీమ్ మొత్తం ఆనందంగా కనిపిస్తోంది. మానుషి చిల్లర్ ఈ చిత్రంతో తెలుగు అరంగేట్రం చేస్తోంది. ఇందులో ఆమె రాడార్ ఆఫీసర్ పాత్రను పోషించింది. దేశభక్తి నేపథ్యంలో తెరకెక్కిన ఈ చిత్రాన్ని హిందీ, తెలుగు భాషల్లో ఏకకాలంలో తెరకెక్కించారు. ఈ చిత్రంలో కీలక పాత్రలో నటించిన నవదీప్‌ని కూడా పోస్టర్ లో చూడవచ్చు. ఆపరేషన్ వాలెంటైన్ డిసెంబర్ 8, 2023న తెలుగు, హిందీలో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్ అవుతుంది. భారత దేశం ఎన్నడూ చూడని అతిపెద్ద వైమానిక దాడుల్లో మన వైమానిక దళం హీరోలు, వారు ఎదుర్కొన్న సవాళ్లను చూపించే ఈ చిత్రం పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. ఈ విజువల్ వండర్ ని భారీ కాన్వాస్‌పై రూపొందిస్తున్నారు.2022లో విడుదలైన 'మేజర్' భారీ విజయం తర్వాత సోనీ పిక్చర్స్ ఇంటర్నేషనల్ ప్రొడక్షన్స్ మరో దేశభక్తి కథతో తిరిగి వస్తోంది.

## రెడ్ ఫ్రాక్ లో మిల్కీ బ్యూటీ



మిల్కీ బ్యూటీ తమన్నా హీరోయిన్ గా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి దశాబ్దానికి పైగా అవుతోంది. ఇప్పటికి వన్నె తగ్గని అందాలతో ఈ అమ్మడు హీరోయిన్ గా దూసుకుపోతోంది. సీనియర్ కేటగిరీలో చేరిపోయిన ఈ బ్యూటీకి తెలుగులో అవకాశాలు తగ్గిన హిందీలో మాత్రం పెరిగాయి. ఓ వైపు సినిమాలు, మరో వైపు వెబ్ సిరీస్ లు కూడా చేస్తోంది. బాలీవుడ్ గడప తొక్కిన తర్వాత తమన్నా అందాల ప్రదర్శనలో పెట్టుకున్న హద్దులు అన్ని చెరిపేసింది. గ్లామర్ రోల్స్ తో పాటుగా ఇంటిమేట్ సన్నివేశాలకి కూడా సై అంటోంది. రీసెంట్ గా నెట్ ఫ్లిక్స్ లో వచ్చిన లస్ట్ స్టోరీస్ 2 వెబ్ సిరీస్ లో విజయ్ వర్మతో రొమాంటిక్ సన్నివేశాలలో శృతి మించి ఈ బ్యూటీ నటించేసింది. ఇక నో కిస్సింగ్ పాలసీని పక్కన పెట్టి మరీ బోల్డ్ పెర్ఫార్మెన్స్ తో ఆదరగొట్టింది. ప్రస్తుతం తన కో స్టార్ విజయ్ వర్మతో డేట్ లో ఉన్న ఈ బ్యూటీ ప్రస్తుతం ఈ రిలేషన్ షిప్ ని ఆశ్వాదిస్తోంది. బాలీవుడ్ వీకెండ్ పార్టీలు, పబ్ లకి బాయ్ ఫ్రెండ్ తోనే కలిసి వెళ్తోంది. ఇదిలా ఉంటే ఈ మధ్యకాలంలో తమన్నా ఫోటోషూట్ లు కూడా ఎక్కువయ్యాయి. మ్యాగజైన్ కవర్ పేజీలకి కూడా ఫోజులు ఇస్తుంది. హాట్ హాట్ అందాలతో తన ఫాలోవర్స్ కి కావాల్సినంత నయనానందం అందిస్తోంది. ఈ ఫోటోలు సోషల్ మీడియాలో కూడా విపరీతంగా వైరల్ అవుతున్నాయి. తమన్నా అందాలకి కుర్రాళ్ళు కూడా క్లీన్ బౌల్డ్ అయిపోతున్నారు. తాజాగా మరోసారి హాట్ ఫోటోలతో ఈ అమ్మడు కనువిందు చేస్తోంది. రెడ్ ఫ్రాక్ లో ఎద అందాలు నిండుగా చూపిస్తూ కుర్రాళ్ళ కలల రాకుమారిగా కనిపిస్తోంది. ఫోకస్ లైట్ తో ఆమె అందం మరింత రెట్టింపుగా కనిపిస్తోంది.ఈ ఫోటోలని ఏకంగా 2.38 లక్షల మంది వీక్షించడం వీక్షించడం విశేషం. ఈ స్థాయిలో తమన్నా అందాల ప్రదర్శన టాలీవుడ్ లో హీరోయిన్ గా ఉన్న సమయంలో ఎప్పుడూ చేయలేదనే కామెంట్స్ వినిపిస్తున్నాయి. అలాగే నెటిజన్లు నుంచి భిన్నమైన కామెంట్స్ తమన్నాగ్లామర్ ఫోటోలకి వస్తున్నాయి.

## ఛత్రపతి రీరిలీజ్



ప్రభాస్, శ్రియా శరణ్ నటించిన బ్లాక్ బస్టర్ మూవీ 'ఛత్రపతి' మరో సారి ప్రేక్షకుల ముందుకు వస్తోంది. దీన్ని ఈ నెల 23న దేశవ్యాప్తంగా విడుదల చేయనున్నారు. రాజమౌళి తీసిన ఈ సినిమా 2005లో విడుదలై సూపర్ హిట్ కావడం ప్రేక్షకులకు గుర్తుండే ఉంటుంది. 18 ఏళ్ల తర్వాత తిరిగి ఈ సినిమాను మరోసారి విడుదల చేయడానికి ఏర్పాట్లు చేశారు. ప్రభాస్ కు ఈ సినిమాతో మంచి గుర్తింపు రావడం తెలిసిందే. ప్రభాస్ పుట్టిన రోజు సందర్భంగా ఈ నెల 23న సినిమా విడుదలకు రంగం సిద్ధం చేశారు. దీనిని 4కే వెర్షన్ లో తీసుకొస్తున్నారు. ఈ సినిమాకు సంబంధించి బుకింగ్ లను కూడా త్వరలోనే ప్రారంభించనున్నారు.

## పనిని పూజిస్తే దేవుడ్ని పూజించటం కంటే గొప్పదని చెప్పే ధర్మం కథే 'సర్వం శక్తిమయం'

: బీవీఎస్ రవి



ప్రియమణి, సంజయ్ సూరి మెయిన్ లీడ్‌గా 'సర్వం శక్తిమయం' అనే వెబ్ సిరీస్‌ను ప్రదీప్ మద్దాలి తెరకెక్కించారు. ఈ వెబ్ సిరీస్‌కు బీవీఎస్ రవి కథను అందించారు. అంకిత్, వినయ్ చద్దా, కౌముది కే నేమని ఈ వెబ్ సిరీస్‌ను సంయుక్తంగా నిర్మించారు. ఆహాలో ఈ వెబ్ సిరీస్ అక్టోబర్ 20 నుంచి స్ట్రీమింగ్ కాబోతోంది. ఈ వెబ్ సిరీస్ అంతా కూడా అష్టాదశ శక్తి పీఠాల గురించి తిరుగుతుంది. ఓ శ్రీమంతుడు తన సమస్యల పరిష్కారం కోసం కుటుంబంతో కలిసి దక్షిణ భారతదేశంలో ఉన్న శక్తిపీఠాలు దర్శించుకునే క్రమంలో ఏర్పడిన పరిస్థితులు, దేవుడి మీద కలిగిన నమ్మకం, అతనిలో వచ్చిన మార్పుల చుట్టూ కథనం తిరుగుతుంది. ఈ వెబ్ సిరీస్‌లో మొత్తంగా పది ఎపిసోడ్‌లు ఉంటాయి. ఇక ఈ దసరా శరన్నవరాత్రుల ఉత్సవాల్లో అమ్మవారి దర్శనం జరుగుతుంది. మరో వైపు ఓటీటీలో ఇలా అష్టాదశక్తి పీఠాల మహత్యం చెప్పేలా వెబ్ సిరీస్ రానుంది. దీనికి సంబంధించిన ప్రెస్ మీట్ బుధవారం హైదరాబాద్‌లో జరిగింది..ఈ సందర్భంగా, రైటర్ బీవీఎస్ రవి మాట్లాడుతూ "కోన వెంకట్‌గారు, కళ్యాణ్ కృష్ణ, ఐఏఎస్ ఆఫీసర్ జయేష్ రంజన్‌గారు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డిగారు అందించిన సపోర్ట్ అంతా ఇంతా కాదు. ఎందుకంటే వారి వల్లే మేం 18 శక్తిపీఠాల గర్భగుడిలో మేం షూటింగ్ చేసుకునే అవకాశం కలిగింది. అందుకు వారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు. ఓ రోజు దర్శకుడు హేమంత్ మధుకర్ అస్సాం కామాఖ్య నుంచి ఫోన్ చేసి తప్పకుండా వచ్చి చూడు అని అన్నాడు. నేను వెళ్లలేకపోయాను. తను అక్కడి నుంచి వచ్చిన తర్వాత ఇదే కాదు.. అష్టాదశ పీఠాలను చూడాలని పట్టుబట్టాడు. ఆయన వల్లనే సర్వం శక్తిమయం సిరీస్ రూపొందింది. ఆయన ఫోన్ చేసి ఇలా అష్టాదశ శక్తిపీఠాల గురించి తెలుసా అని అన్నాడు. కొంచెం తెలుసు అని అన్నాను. అప్పుడాయన. దీనిపై మనం వెబ్ సిరీస్ చేయాలని చెప్పి బెంగుళూరుకి పిలిచారు. 18 శక్తి పీఠాలను దర్శించటం సాధారణ విషయం కాదు. ఇంత టెక్నాలజీ ఉన్నప్పుడు దీన్ని అందరికీ చూపించాలని అన్నారు. పనిని పూజిస్తే దేవుడ్ని పూజించటం కంటే గొప్పదని చెప్పే ధర్మం కథే సర్వం శక్తిమయం. హేమంత్ మధుకర్ లేకపోతే ఇది పూర్తయ్యేది కాదు. ప్రదీప్ ఎంతో గొప్ప దర్శకుడు కాబోతున్నారు. సిరాశ్రీగారికి థాంక్స్. అక్టోబర్ 20న సర్వం శక్తిమయం ఆహాలో స్ట్రీమింగ్ కానుంది" అన్నారు.

## విడుదలకు సిద్ధమైన అథర్వ



సస్పెన్స్, క్రైమ్ జానర్లకు ఎప్పుడూ ఆదరణ ఉంటుంది. అయితే ఆ జానర్ తో యూత్‌కు నచ్చేలా రొమాంటిక్, లవ్ ట్రాక్‌ను జోడించి అన్ని రకాల ఎమోషన్స్‌తో తెరకెక్కించిన చిత్రమే అథర్వ. నూతలపాటి నరసింహం, అనసూయమ్మ సమర్పణలో పెగ్గో ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై ఈ చిత్రం రూపొందుతోంది. ఈ సినిమాలో కార్తీక్ రాజు, సిమ్రాన్ చౌదరి, ఐరా హీరోహీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈ మూవీకి మహేష్ రెడ్డి దర్శకత్వం వహిస్తుండగా సుభాష్ నూతలపాటి నిర్మిస్తున్నారు. విజయ, ఝాన్సీ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్స్‌గా వ్యవహరిస్తున్నారు. అథర్వ చిత్రం నుంచి ఇప్పటి వరకు విడుదల చేసిన టీజర్, సాంగ్స్, పోస్టర్స్ ఇలా అన్నీ కూడా ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచాయి. అథర్వ సినిమాలో క్లూస్ టీం విశిష్టతను, ప్రాముఖ్యతను చూపించేలా గ్రిప్పింగ్ కథనంతో అందరినీ ఆశ్చర్యపర్చబోతున్నారు. పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు పూర్తయ్యాయి. ప్రస్తుతం ఈ మూవీ సెన్సార్ జరుగుతోంది. అథర్వ అవుట్ పుట్ పట్ల దర్శక నిర్మాతలు ఎంతో సంతృప్తిగా ఉన్నారు. తప్పకుండా విజయం సాధిస్తుందనే నమ్మకంతో చిత్రయూనిట్ ఉంది.



## చీరలో నిహారిక స్టన్నింగ్!

గత కొద్ది రోజులుగా నిహారిక కొణిదెల గ్లామరస్ ఫోటో షూట్స్‌తో సోషల్ మీడియాలో రచ్చ చేస్తున్న సంగతి తెలిసిందే. మరీ ముఖ్యంగా ఈ వారం రోజుల నుంచి అయితే భిన్నమైన గెటప్స్‌ను ట్రై చేస్తూ వేదాంతాలను క్యాప్షన్లుగా రాసుకొస్తోంది. తాజాగా మరో ఫొటోషూట్‌లో బ్లౌజ్ లేకుండా చీర ధరించి మత్తు పోజులిచ్చింది. అవి నెటింట బాగా చక్కర్లు కొడుతున్నాయి. వివరాల్లోకి వెళితే.. ప్రస్తుతం నిహారిక కుటుంబంలో పెళ్లి సందడి నెలకొన్న సంగతి తెలిసిందే. లావణ్య త్రిపాఠి -వరుణ్ తేజ్‌ల వివాహం నవంబర్ 1న జరగనుంది. దీనికి సంబంధించిన ఏర్పాట్లు చకచక జరుగుతున్నాయి. ప్రస్తుతం ఈ పనుల్లో నిహారిక కూడా కాస్త బిజీగా ఉంటూనే ఈ ఫొటోషూట్లు చేస్తున్నట్లు కనిపిస్తోంది. తాజా ఫొటోషూట్‌లో బ్లూ కలర్ శారీలో బ్లౌజ్ లేకుండా చీరలో కనువిందు చేసింది నిహారిక. సైడ్ అండ్ ఫ్రంట్ యాంగిల్‌లో పోజులిచ్చింది. రెండు జడలు వేసుకుని, ముక్కుపుడుక, మెడలో నెక్లెస్ ధరించి రెట్రో లుక్‌లో ఆకట్టుకుంది. విశ్వ సృష్టికర్త గాడెసెస్ కూష్మాడ సెలబ్రేషన్స్ చేసుకుంటున్నాను. ఈ నీలి రంగు సమస్త సృష్టి, ఇందులో ఉన్న బలాన్ని ప్రతిబింబిస్తుంది. అని రాసుకొచ్చింది. ఈ పిక్స్‌ను నెటిజన్లు, మెగా అభిమానులు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.